**రిపోర్టర్లు కావలెను**

కడప జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు.. నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) మైదుకూరు,రాజంపేట, రైల్వే కోడూరు, బద్వేలు, కమలాపురం, జమ్మలమడుగు, రాయచోటి మరియు పులివెందులకు రిపోర్టర్లు కావలెను.

కడప జిల్లా బ్యూరో

9866445574

https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

**రిపోర్టర్లు కావలెను**

నెల్లూరు జిల్లా నందు ప్రింటింగ్ రంగంలోకి మరో ఆణిముత్యంగా నిలబడబోతున్న మన శ్రీచక్ర దినపత్రికకు నియోజకవర్గం (డివిజనల్ ఇంచార్జ్) కందుకూరు,ఉదయగిరి, కావలి, కొవ్వూరు, నెల్లూరు మరియు నెల్లూరు రూరల్ రిపోర్టర్లు కావలెను.

నెల్లూరు జిల్లా బ్యూరో : 9000847121

స్టాఫ్ రిపోర్టర్ : 77802 03352

సంపుటి 7 | సంచిక 250 | కర్నూలు | గురువారం, 25 జనవరి 2024 | పేజీలు 12 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad

# దొంగ ఓట్లతోనే వై నాట్ 175 కుట్ర

## వైసీపీ ప్రభుత్వంపై పురందేశ్వరి విమర్శలు

**విజయవాడ, జనవరి24(శ్రీచక్ర) :**

సీఎం జగన్ 'వైనాట్ 175' వెనుక దొంగ ఓట్ల ద్వారా లబ్ది పొందాలనే కుట్ర దాగి ఉందని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆరోపించారు. ఓటర్ల జాబితాలో వైకాపా ఎన్నో అక్రమాలకు పాల్పడుతోందన్నారు. విజయవాడలో 'గావ్ చలో అభియాన్'ను ఆమె ప్రారంభించారు. ఒక్క తిరుపతి ఉప ఎన్నికలోనే 35 వేల దొంగ ఓట్లు వేయించారని మండిపడ్డారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆగహం వ్యక్తం చేశారు. వీటిన్నింటినీ ప్రజలకు వివరించి జగన్ కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. జిల్లాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కోట్లు మంజూరు చేసిందన్నారు. కేంద్రం సహకారం లేకుండా రాష్ట్రం చేసిందొక్కటీ లేదని విమర్శించారు. ఎన్నికల్లో పొత్తుల విషయం తమ అగ్రనాయకత్వం ఆలోచిస్తోందని పురందేశ్వరి తెలిపారు.




## ఓదార్పులకు దూరంగా జగన్

- ఎవరు ఆందోళన చేసినా ఒక్కటే
- అంగన్‌వాడీల విషయంలోనూ అదే మంత్రం

2



## ఇండియా కూటమిలో లుకలుకలు

- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
- బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

**కోల్‌కతా, జనవరి24(శ్రీచక్ర) :**



పశ్చిమ బంగా ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్‌తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్‌లో కాంగ్రెస్‌కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం కాంగ్రెస్ వెంపర్లాడదని ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ప్రత్యేకహోదాతోనే ఏపీకి మనుగడ

- అది దక్కకుండా ఇద్దరూ పోటీ పడ్డారు
- బీజేపీకి ఊడిగం చేస్తున్న నేతలతో ఏపీకి నష్టం
- చంద్రబాబు, జగన్ రాజకీయాలతో ప్రత్యేకహోదా మాయం
- కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే విషయం ప్రచారం చేయాలి
- కాంగ్రెస్ శ్రేణులకు పీసీసీ చీఫ్ షర్మిల పిలుపు

**విశాఖపట్టణం,జనవరి24(శ్రీచక్ర) :**

ప్రత్యేక హోదా సాధిస్తేనే ఎపికి మనుగడ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఇది కాంగ్రెస్ వల్ల మాత్రమే సాధ్యం కాగలదని అన్నారు. ఈ మేరకు గతంలో పదేళ్లపాటు పాలన చేసిన చంద్రబాబు, వైఎస్జగన్ పాలకుల తీరుపై షర్మిల స్వరం పెంచారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం విశాఖ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె దస్పల్ల హోటల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిల సమక్షంలో ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల తన అన్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై సెటైర్లు వేశారు. మూడు రోజుల కిందట సీఎం జగన్ పై విమర్శలు చేస్తూ జగన్ రెడ్డి అని సంబోధించిన షర్మిలను.. ఆమె బంధువు వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖలో మాట్లాడిన షర్మిల.. జగనన్న గారు అని సంబోధిస్తూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరి కారణంగానే ప్రత్యేక హోదా దక్కలేదన్నారు. వీరు బిజెపికి లొంగిపోయి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. అధికార వైఎస్ఆర్ సీపీతోపాటు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైసీపీ, టీడీపీ కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు వి కనిపించే పొత్తులు అని, వైసీపీ అధినేత సీఎం జగన్‌వి కనిపించని పొత్తులు అని విరుచుకు పడ్డారు. విశాఖపట్టణం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఏపీ సీఎం జగన్‌పై షర్మిల మరోసారి విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పారని షర్మిల గుర్తుచేశారు. దాంతో ప్రజలు 22 మంది ఎంపీలను గెలిపించారని వివరించారు. ప్రత్యేక హోదా ఏదీ అని అడిగారు. లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ ఎంపీలు గెలిచిన వెంటనే సీఎం జగన్ ఆ విషయం మరచి పోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా కోసం ఒక్కరోజు కూడా ఉద్యమించ లేదని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రను వైసీపీ, తెలుగుదేశం పార్టీ రెండు మోసం చేశాయని వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న కంపెనీలను ప్రైవేట్‌కి అప్పగిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకు విక్రయించారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ఇందిరమ్మ హయాంలో ఏర్పడిందని గుర్తుచేశారు. వైఎస్సార్ హయాంలో 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం కుట్రలో భాగం అని షర్మిల ధ్వజమెత్తారు.





## కోడికత్తి కేసులో శ్రీనుకు బెయిల్

- తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**అమరావతి, జనవరి24(శ్రీచక్ర) :**

కోడికత్తి కేసులో నిందితుడు శ్రీను బెయిల్ పిటిషన్‌పై తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. హత్యాయత్నం కేసులో నాలుగున్నరేళ్లకు పైగా నిందితుడు జైల్లో మగ్గుతున్నాడని, బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గతంలో ఎన్ఐఏ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సీఎం జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పకుండా విచారణ పక్రియ ఆలస్యం అయ్యేలా చేస్తున్నారని, దీంతో నిందితుడు జైల్లోనే మగ్గుతున్నాడని పిటిషనర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. హత్యాయత్నం కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంతకాలం జైల్లో ఉండటం సరికాదని కోర్టుకు వివరించారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది.

## ఇక ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేయను

- 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్నాను
- ఇదే విషయం సిఎం జగన్‌తోనూ చెప్పా
- ఆయన మాత్రం పోటీచేయాలంటున్నారు
- మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు

**శ్రీకాకుళం, జనవరి24(శ్రీచక్ర) :**

వచ్చే ఎన్నికల్లో తనకు పోటీ చేసే ఆలోచన లేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. శ్రీకాకుళం జిల్లా ఇప్పిలి ఆసరా ఉత్సవాల్లో ఆయన పాల్గొని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను తప్పకుండా పోటీ చేయాలనే సీఎం జగన్ కోరుతున్నారని తెలిపారు. పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని సీఎంతో చెప్పగా.. అందుకు ఆయన ఒప్పుకోవడం లేదని అన్నారు. తాను పోటీ చేయడంపై ఇంకా సీఎం జగన్ కు స్పష్టత ఇవ్వలేదని స్పష్టం చేశారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యేగా ఉన్న తనకు మరోసారి బరిలో నిలవాలనే ఆలోచన లేనట్లు చెప్పారు. 'వచ్చే ఎన్నికల్లో పోటీపై నేను ఇంకా సీఎం జగన్ కు స్పష్టత ఇవ్వలేదు. 33 ఏళ్లకే మంత్రినయ్యాను. ప్రజలంతా తాను పోటీ చేయాలని చెబితే అదే విషయం సీఎంకు తెలియజేస్తా. ఆయన నిర్ణయం మేరకు నడుచుకుంటానని ధర్మాన స్పష్టం చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ మంత్రి ధర్మాన ప్రసాదరావు ఇలా తన పోటీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో పోటీపై మంత్రి చేసి కామెంట్స్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. ఈసారి ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆలోచన లేదని అన్నారు. 25 ఏళ్ళు ఎమ్మెల్యేగా పనిచేశానని.. ఇప్పుడు రెస్ట్ తీసుకుంటానని సీఎం జగన్‌కు చెప్పినట్లు తెలిపారు. రాజకీయాల్లో విసిగి పోయానన్నారు. పార్టీ కోసం తప్పకుండా పోటీ చేయాలని సీఎం జగన్ కోరుతున్నారని.. అయితే పార్టీ వ్యవహారాలు చూసుకుంటానని సీఎంకు చెప్పానన్నారు. అయితే అందుకు ముఖ్యమంత్రి ఒప్పుకోవడం



లేదన్నారు. తన పోటీపై సీఎం జగన్‌కు ఇంకా స్పష్టత ఇవ్వలేదన్నారు. కు నచ్చితే పోటీ చేస్తా...లేకపోతే తప్పుకుంటాను. 33 ఏళ్లకే మంత్రిని అయ్యాను. ప్రజలు ఏమి కోరుకుంటే అదే చేస్తా...ప్రజలు వద్దనుకుంటే పోటీ చేయనని అంటూ మంత్రి ధర్మాన ప్రసాదరావు పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీపై ధర్మాన అభిప్రాయంపై వైసీపీ నేతలు విస్మయం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. చివరకు పోటీకి సంబంధించి ధర్మాన ఎలాంటి నిర్ణయం తీసుకుంటారనే ఆసక్తి సర్వత్రా నెలకొంది.

# రాజకీయ సంస్కరణలు రావాల్సిందే !

భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్మల కాలాన్ని పరిగణించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 75 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నా రా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మలకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాలను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో

కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ద వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. బెయిల్ మీద ఉన్న జగన్ సిఎంగా చలామిణి అవుతున్నారు. తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు. ఇలాంటివన్నీ విచారణకు అర్హమైనవిగా ఉండాలి. ఇలాంటి అనేక విషయాలను చూస్తున్నాం కనుక రాజ్యాంగ సవరణలు అవసరం. ఇందుకు దేశవ్యాప్తంగా చర్చ చేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్టామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. అంత్యంత ముఖ్యమైన ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించు కోవాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగ పడుతోంది.నిరంతరంగా ఒక్కరే ఎంపిగా, ఎమ్మెల్యేగా లేదా సిఎంలు, ప్రధానులు, మంత్రులుగా ఉండకుండా లేదా మరే ఇతర రాజకీయ పదవిలో కొనసాగే హక్కు లేకుండా రాజ్యాంగ సంస్కరణలు రావాలి. కనీసం రెండు టర్మలకు మించి ఒక వ్యక్తి ఏ పదవిలో అయినా ఉండకుండా అమెరికా తరహాలో రాజ్యాంగ సవరణ చేసుకోవాలి. అప్పుడే రాజకీయ అవినీతిని అరికట్ట వచ్చువచ్చు. ఇందుకు ప్రజల్లో బలమైన చర్చ జరగాలి. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

# పర్మినెంట్ ఓటర్ కార్డుకు అడుగు పడాలి

- ఆధార్ మాదిరి ప్రత్యేక ఓటర్ కార్డు రావాలి
- ఎన్నికల సంస్కరణలపై ఇసి దృష్టి సారించాలి

**న్యూఢిల్లీ,జనవరి24(శ్రీచక్ర) :**

ఏటా ఓటరు దినోత్సవం జరుపుకుంటున్నా.. ఓటు విషయంలో పక్కా ప్రణాళికలు అమలు కావడం లేదు. ఆధార్, పాన్‌కార్డు పక్కాగా ఉంటున్నా...ఓటరు కార్డును నేటికీ పక్కాగా రూపొందించుకోవడం లేదు. ఎక్కడ లోపం ఉందో ఎన్నికల సంఘం ఆలోచించడం లేదు. ఓటరు దినోత్సవాన ఎన్ని ప్రకటనలు గుప్పించినా నేటికీ పక్కాగా ఓటు నమోదు కార్యక్రమాలు జరగడం లేదు. ఓటును ఆధార్‌కు అనుసంధానం చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజ్యాంగ సంస్కరణలపైనా చర్చించాలి. అలాగే పర్మినెంట్ ఓటర్ ఐడి కార్డు నంబర్ ఉంటే తప్ప దొంగ ఓట్లకు స్వస్తి చెప్పలేము. ఓట్లను తొలగించారన్న ఆందోళనలూ తప్పుతాయి. ఈ రెండు అంశాలను ప్రజలు, మేధావులు విస్తృతంగా చర్చించాలి. ఇకపోతే తమ ఓటు పదిలం అన్న భరోసా ప్రజల్లో రావడం లేదు. ఎన్నికల సంఘం ఈ మేరకు అనేక కార్యక్రమాలతో ప్రజల్లో ఓటు చైతన్యానికి కృషి చేయాలి. అయితే సంస్థాగతంగా ఉన్న లోటుపాట్లపై మాత్రం కేంద్ర ఎన్నికల సంఘం దృష్టి సారించడం లేదు. ఓటర్ల నమోదు మొదలుకుని దొంగ ఓట్ల వరకు అనేక అనర్థాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదు. ఓటు వేసేందుకు వెళ్లే వరకు ఓటు ఉంటుందో లేదో తెలియడం లేదు. ఆధార్ నమోదు చేసుకున్నట్లుగానే పర్మినెంట్ నంబర్ ఉండాలి. పాన్ కార్డు నమోదయితే పర్మినెంట్ నంబర్ ఉంటుంది. ఓటుకు పర్మినెంట్ నంబర్ రావాల్సి ఉన్నా ఎందుకనో ప్రభుత్వం లేదా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడం లేదు. ఓటుకు ఆధార్ అనుసంధానం చేయడం ద్వారా ఓటును కూడా పర్మినెంట్ చేయాలి. ఇదే సందర్భంలో ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ కూడా కేటాయిస్తే మరీ మంచిది. అప్పుడు బోగస్ అన్నదానికి చెక్ పెట్టగలం. ఎన్నికల సంస్కరణలను ఆషామాషీగా కాకుండా పక్కాగా అమలు చేస్తేనే మంచిది. ఓటుకు కూడా ఆధార్ లాగా పర్మినెంట్ నంబర్ ఉంటే ఇలాంటి తొలగింపు అవకాశాలు ఉండవు. ఎలాంటి లోటుపాట్లు లేని ఓటరు నమోదుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఎన్నికల సంఘం గుర్తించడం లేదు. స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన రాజ్యాంగ వ్యవస్థగా ఉన్న ఎన్నికల సంఘం ఈ మధ్య అనేక వివాదాల్లో చిక్కుకుంటోంది. విపరీతమైన అధికారాలు కలిగి ఉన్నా సమర్థత ప్రదర్శించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఎన్నికలు ప్రాణప్రదమైనవి. ఓటర్ల జాబితాలు ఎంత స్వచ్ఛంగా, దోషరహితంగా ఉంటే ఎన్నికలు అంత సవ్యంగా జరుగుతాయి. కానీ ఇప్పుడదే వివాదంగా మారింది. ఓటర్ల నమోదు, తొలగింపు ఓ ప్రహసనంగా మారంది. పక్కా కార్యాచరణ జరగడం లేదు. శేషన్ లాగా బూజు దులిపి హంటర్ చేతబట్టిన వారు తరవాతి కాలంలో రాలేదు. ఓటర్ల నమోదు, తొలగింపు, నిర్వహణ అంతా వివాదాల్లో నడుస్తోంది. ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్ప క్షపాతంగా నిర్వహించడం ఈ సంస్థ నైతిక బాధ్యత. ఓటర్ల జాబితాలలో అనేక అవక తవకలు బయటపడుతున్నా పట్టించుకోవడం లేదు. ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి పైనా, రాష్ట్రప్రభుత్వ సిబ్బంది పైనా ఆధారపడి చర్యలు తీసుకోవలసి ఉంటుంది. రాష్ట్ర అధికారులు సహజంగానే అధికారపార్టీకి విధేయంగా ఉంటారు. అటువంటప్పుడు అధికారపార్టీ బుద్ధిపూర్వకంగా రకరకాల ఎన్నికల అక్రమాలకు ఒడిగట్టితే వాటిని ఎన్నికల కమిషన్ ఏవిధంగా నివారించగలదనే సందేహం కలుగుతోంది. ఏటా జాతీయ ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ ఓటర్ల సవరణపై కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇప్పటి వరకు వచ్చిన ఆరోపణలను గమనించి సంస్కరణలకు శ్రీకారం చుట్టాలి. ఓటర్ల తొలగింపు ఇప్పుడు పెద్ద సమస్యగా పరిణమించింది. దీనిని ఏ విధంగా చక్కదిద్దుతారో తెలియడం లేదు. ఓటరు ఐడి కార్డు పట్టుకుని వెళితే జాబితాలో పేర్లు ఉండడం లేదు. దీనికి పక్కా విధానం అమలు కావాల్సి ఉంది. దొంగ ఓట్ల విషయంలో కూడా ఇసి సరైన చర్యలు తీసుకోవడం లేదు. ఓట్ల నమోదులో కొన్ని రాజకీయ పక్షాలు అదే పనిమీద ఉంటాయి. అధికార పార్టీ నేతలు బోగస్ ఓట్లను చేర్పించేందుకు ప్రత్యేక కార్యక్ర మాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారన్న ఆరోపణలు అన్నచోట్లా వున్నాయి. సర్వేల పేరిట జరుగుతున్న తతంగం కూడా అధికార పార్టీ నేతల పర్యవేక్షణలోనే సాగుతోందని ప్రతిపక్షాలు అంటున్నాయి. రెవెన్యూ అధికారులు ఎటువంటి విచారణ లేకుండానే బోగస్ ఓటర్లను నమోదు చేసుకుంటున్నారంటూ ఆరోపణలు వస్తున్నాయి. దొంగ ఓట్లు ఫలానా ప్రాంతంలో ఉన్నాయనీ, దర్యాప్తు జరిపించి నిజం నిగ్గు తేల్చాలనీ ఎన్నికల ప్రధానాధికారి జిల్లా ఎన్నికల అధికారిని ఆదేశిస్తే చక్కదిద్దుతారన్న భరోసా లేదు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. అప్పుడే ఇసి సక్రమంగా ముందుకు వెళ్లగలదు. అధికారుల పరిశీలనలో దొంగ ఓట్లు నమోదైనట్టు రుజువైతే తప్ప చర్యలకు ఉపక్రమించడం లేదు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా నామినేషన్ వేయడానికి గడువు ముగిసే క్షణం వరకూ కొత్త ఓట్లను చేర్చుకునే పక్రియ కొనసాగుతోంది. ఇకపోతే రాజకీయ పార్టీల ప్రమేయంతో ఓట్ల తొలగింపు జరుగు తోందన్న వాదన ఉంది. దీనిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. దొంగ ఓట్లను తొలగించాలనే పట్టుదల కేంద్ర ఎన్నికల కమిషన్‌కు నిజంగా ఉంటే అందుకోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలి. అంకిత భావంతో పనిచేసే సిబ్బందిని తగినంతగా సమకూర్చాలని రాష్ట్రపతిని అభ్యర్థించాలి. నామినేషన్ల గడువు ముగియడానికి ముందు ఉన్న ఓట్లకు పదిహేను లేదా ఇరవై శాతం కొత్త ఓట్లు నమోదు చేస్తున్నారు. నామినేషన్లు ముగిసిన తర్వాత దొంగ ఓట్లను గుర్తించి, తొలగించడానికి తగిన సమయం ఉండటం లేదు. అక్రమాలు జరిగినట్టు తెలుసుకొని ఎన్నికల పక్రియ ముగిసిన తర్వాత అధికారులపైన ఎటువంటి చర్య తీసుకున్నా లాభం ఉండదు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్లకు మంచి పేరు ఉన్నప్పటికీ ఎన్నికలలో ధన ప్రభావం విపరీతంగా పెరిగింది. అక్రమాలకు అంతులేకుండా పోతున్నది. అధికార యంత్రాంగాన్ని దుర్వినియోగం చేయడం యథావిధిగా జరుగుతోంది. గతానుభవాను దృష్టిలో పెట్టుకుని పక్కాగా ఓటరు నమోదు కార్యక్రమం ఉండాలి. అవసరమైతే సాంకేతి కతను మరింతగా ఉపయోగించు కోవాలి. ఎన్నికలలో అవకతవకలకు పాల్పడిన అధికారులు ఎంతవారైనా వారిపైన చర్యలు తప్పవన్న హెచ్చరికలు కఠినంగా అమలు కావాలి. అప్పుడే భయం ఏర్పడుతుంది. అందుకు ఎన్నికల సంఘం ముందుకు వస్తుందా అన్నది చూడాలి. ఆధార్‌తో ఓటర్ ఐడీ అనుసంధానం ద్వారా దాన్ని పరిష్కరించడానికి అవకాశం ఏర్పడు తుంది. అయితే ఆధార్ కార్డు లాగానే ఓటరు ఐడికి కూడా పర్మినెంట్ నంబర్ ఉంటే బాగుంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇలా చేయడం వల్ల ఓటును కోల్పోవడం లేదా..బోగస్‌ను నివారించవచ్చని అంటున్నారు. ఆధార కార్డు మాదరిగా ఓటర్ ఐడికి నంబర్ ఉంటే మంచిదని అంటున్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా.. ఓటు పరమపవిత్రంగా ఉండేలా...ఒకరి ఓటు మరొకరు వేయకుండా..ఓటును అకారణంగా తొలగించకుండా కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. ఓటరు దినోత్సవం జరుపుకుంటున్న వేళ కఠిన సంస్కరణలతో ఎన్నికల సంఘం ముందుకు సాగాల్సి ఉంది.

# ఓదార్పులకు దూరంగా జగన్

- ఎవరు ఆందోళన చేసినా ఒక్కటే
- అంగన్‌వాడీల విషయంలోనూ అదే మంత్రం

**అమరావతి,జనవరి24(శ్రీచక్ర) :**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు కనిపించడం లేదు. తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. ఇప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడం లేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. ఇప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ న ఓరు మెదపలేదు. ఇప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఎంపిలు, ఎమ్మెల్యేలు తమ టిక్కెట్ల విషయంలో ఆందోళన చెందుతున్నా వారికి ఊరట దక్కడం లేదు. వారు కలసి తమ గోడు చెప్పుకుందామనుకున్నా..వారికి ఓదార్పు దక్కడం లేదు. ఆందోళన చేసిచేసి అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించాలరనే చెప్పాలి. మొత్తంగా నాలుగున్నరేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చడం లేదు. ఇందుకు తాజాగా ఉద్యోగుల



ఆందోళనను కూడా చూడవచ్చు. అమరావతి విషయంలో జగన్ ధోరణి ఇందుకు విరుద్ధంగా ఉంది. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమరావతికి భూములు ఇచ్చిన రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపాయింట్‌మెంట్ ఇవ్వడానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా అనలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. రైతులను చంద్రబాబు పెయిడ్ ఆర్టిస్టులుగా గుర్తించడం వల్లనే ఈ సమస్య వచ్చింది. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తున్నది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించమని ఆదేవాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడా లని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడు తున్నారు. జరుగుతున్న వ్యవహారమంతా ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడుపై కోపంతో అన్నది స్పష్టంగా తెలుసుకోవచ్చు. మొత్తంగా ఏపీలో రాజధాని మార్పుపై ఆందోళనలు జరిగినా.. ఏమీ చేయలేక పోయారన్న ధీమాలో సిఎం జగన్ ఉన్నారు. రాజధానిని మార్చడాన్ని సిఎం జగన్ చాలా సులువైన విషయంగా పరిగణించారు. అందుకే తాజాగా అంగన్‌వాడీలు కూడా డీలాపడేలా చేస్తున్నారు.

# స్వార్థం పతన హేతువు ! (ఆధ్యాత్మికం)

**తిరుమల,జనవరి24(శ్రీచక్ర) :**

స్వార్థం ఎంతటికైనా పురిగొల్పుతుంది. మానవుడిలో పశుప్రవృత్తి కనిపిస్తుంది. మృగంగా తయారు చేస్తుంది. మానవజీవన పురోగతికి, ఉత్తమ సమాజ నిర్మాణానికి స్వార్థ గుణం పెద్ద అవరోధం. ఏ విధమైన వికాసం జరగడానికైనా ముఖ్యమైన అడ్డంకి కాగలదు.ఆస్తి కోసం తల్లిదండ్రులను, అన్నదమ్ములను కడతేర్చేలా చేస్తుంది. తనకు మాత్రమే అన్న ధోరణి వాంఛనీయం కాదు. ఎవరికైనా కొంత వరకూ స్వార్థం ఉండవచ్చు. ఆ స్వార్థం వారికి కొంతవరకు ఉపయోగపడచ్చు. కానీ.. ఆ గుణం ఎక్కడ శ్రుతి మించుతుందో అక్కడ మానవసంబంధాలు, మానవవిలువలు విధ్వంసానికి గురవుతాయి. భాగవతంలో కంసుని విషయంలో ఇదే జరిగింది. సోదరి దేవకీదేవిని, వసుదేవుని వారి వివాహానంతరం తానే సారథిగా మారి రథంలో తీసుకెళ్తుండగా.. అశరీరవాణి మాటలు విన్న కంసుడు తన సోదరిని, వసుదేవుని సంహరించే ప్రయత్నం చేశాడు. చివరకు వారి వినతి కారణంగా బంధించాడు. తాను పూర్వం కాలనేమినని, తనను విష్ణువు సంహరించాడని తెలుసుకున్న కంసుడు విష్ణుద్వేషంతోనే తన జీవితాన్ని గడిపాడు. కన్న తండ్రినే కారాగారంలో బంధించి శూరసేన రాజ్యపాలన మొదలుపెట్టాడు. తాను మాత్రమే రాజుకావాలన్న స్వార్థం బాంధవ్యాన్ని కూడా విస్మరించేలా చేసింది. మిక్కిలి స్వార్థబుద్ధితో తమ తల్లిదండ్రులను, సోదరులను, ఒక్కోసారి పుత్రులను, అవసరమైతే స్నేహితులను, సఖీజానాన్ని కూడా వధించడానికి వెనకాడరు. అదే విషయాన్ని పోతన మహాకవి భాగవతలో వివరించారు. కేవలం తన స్వార్థం కోసం ఆత్మీయులను కూడా చంపాలన్న యోచన ఎంత అమానుషమో భాగవతం చెబుతుంది. పరమ స్వార్థపరుడు కనుకనే కంసుడు యదువంశీయులతో వైరం పెంచుకొని ఇతర రాక్షస రాజులు, బాణుడు, భౌముడు, జరాసంధుడు మొదలైన వారి సాయంతో వారితో కయ్యం కొనసాగిస్తూ వచ్చాడు. శ్రీమహావిష్ణువే మరోచోట పుట్టి పెరుగుతున్నాడన్న సమాచారం తెలియగానే.. ప్రలంబుడు, బకుడు, చాణూరుడు, తృణావర్తుడు, అఘాసురుడు, ముష్టికుడు, అరిషుడు, ద్వివిదుడు, పూతన, కేశి, ధేనుకుడు మొదలైనవారిని ప్రయోగించడం అతనిలోని క్రూరత్వానికి పరాకాష్ట. అతడి స్వార్థమే అతడి సర్వనాశనానికి దారి తీసింది.

శ్రీచక్ర
గురువారం । జనవరి । 25 । 2024
Thursday । 25 । January । 2024
email: sreechakratelugu@gmail.com



# కర్నూలు పట్టణంలోని బంగారుపేటలో నాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు







- కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భారీగా పట్టుబడిన నాటుసారా
- రానున్న ఎన్నికల నేపథ్యంలో విస్తృతందా దాడులు
- జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర) :**

జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కర్నూలు సబ్ డివిజన్ డిఎస్పీ విజయ శేఖర్ ఆధ్వర్యంలో కర్నూలు రెండవ పట్టణ పోలీసులు కర్నూలు బంగారు పేటలో నాటు స్థావరాలపై పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 12 వందల లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు. 130 లీటర్ల నాటు సారా , 500 కేజీల నల్లబెల్లం ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా ఎస్సైలు ఖాన్, ప్రేమ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**కైరుప్పల గ్రామంలో నాటు సారా స్థావరాలపై విస్తృతంగా దాడులు..**

బుధవారం ఉదయం జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు పత్తికొండ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆస్పరి యుపియస్ పోలీసులు కైరుప్పల గ్రామంలో నాటు స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ కార్డన్ సెర్చ్ ఆపరేషన్ దాడుల్లో 100 లీటర్ల నాటు సారా ఊట బెల్లం ను ధ్వంసం చేశారు. 30 మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడులలో దేవనకొండ సిఐ శ్రీనివాసులు, ఆస్పరి సిఐ హనుమంతప్ప, ఆలూరు ఎస్సై ఓబులేషు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పురుషులతోపాటు స్త్రీలకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే ఏ దేశమైనా అభివృద్ధి

- సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ

**కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర):**



సమాజంలో బాలికల పట్ల ఉన్న వివక్షతను దూరం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. బుధవారం కర్నూల్ నగరంలోని కీర్తన అనాధ ఆశ్రమానికి జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని నెల రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకొని అనాధాశ్రమంలో కీర్తన అనే బాలికను డాక్టర్ శంకర్ శర్మ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి గర్భంలో ఉన్న దశనుండే ఆడపిల్ల పట్ల సమాజంలో వివక్ష నెలకొనడం దురదృష్టకరమన్నారు. ఆడపిల్ల అని తెలియగానే గర్భంలోనే చంపివేయడం లేదా పుట్టిన వెంటనే చంపడం, ముళ్ళ పొదలలో వేయడం జరగడం అనాగరికరం అన్నారు. సమాజంలో అన్ని విధాల మహిళల పట్ల వివక్ష కొనసాగుతుందని చెప్పారు. పురుషులతో సమానంగా సమాన అవకాశాలు లేకపోవడం ,పురుషులతో సమానంగా కూలీలు ఇవ్వకపోవడం లాంటి వివక్ష ఇంకా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికలు బయటికి వెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొందని వివరించారు . మత్తు పదార్థాల వినియోగం ఎక్కువ కావడంతో బాలికలపై లైంగిక దాడులు కొనసాగుతున్నాయని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలను గౌరవించడం నేర్చుకోవాలి అన్నారు .తల్లిదండ్రులు చనిపోయి ...లేదంటే తల్లిదండ్రులు పుట్టిన వెంటనే చెత్తకుప్పల్లో, ముళ్ళ పొదలలో వేయడం వల్ల అనాధలుగా జీవించాల్సిన దుస్థితికి రావడం దురదృష్టకరమని చెప్పారు. అలాంటి అనాధలను గుర్తించి కీర్తన అనాధాశ్రమం ద్వారా ఆదరిస్తున్న నిర్వాహకుడు విజయకుమార్ను అభినందించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో బాలికా విద్యను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కుటుంబంలో ఒక స్త్రీ చదివింది అంటే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని వివరించారు .కేరళ రాష్ట్రంలో బాలిక విద్యను ప్రోత్సహించడం వల్లే ఆ రాష్ట్రం అభివృద్ధి చెందిన రాష్ట్రంగా దేశంలో నిలిచిపోయిందని వివరించారు .బేటి బచావో.. బేటి పడావో అంటూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బాలికా విద్యను ప్రోత్సహించిన విషయాన్ని ఆయన తెలిపారు .ఆడపిల్ల అర్ధరాత్రి ఒంటరిగా తిరిగినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చిందని మహాత్మా గాంధీ చెప్పిన సూక్తిని ఆయన గుర్తు చేశారు .ఈ సందర్భంగా బాలికలందరికి జాతీయ బాలిక దినోత్సవ శుభాకాంక్షలు సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో కీర్తన అనాధాశ్రమం నిర్వాహకుడు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత తీసుకుంటా

- మౌర్య ఇన్‌లో టి.జి భరత్ ఆధ్వర్యంలో 18 కంపెనీలతో జాబ్ మేళా
- జాబ్‌మేళాలో కంపెనీలు పాల్గొనకుండా కొందరు అడ్డుపుల్ల వేస్తున్నారని మండిపడ్డ టి.జి భరత్

**కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర):**

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం మౌర్య ఇన్‌లో ఆయన ఆధ్వర్యంలో 18 కంపెనీలతో జాబ్‌మేళా నిర్వహించారు. వెయ్యి మందికిపైగా యువతీ, యువకులు ఈ జాబ్‌మేళాకు రిజిస్ట్రేషన్ చేసుకొని హాజరయ్యారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో నిరుద్యోగులు పెరిగిపోతున్నారన్నారు. తమ కంపెనీ ద్వారా ఇప్పటికే వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామన్నారు. ఇక ప్రతి రోజూ తనను 5 నుండి 10 మంది దాకా ఉద్యోగాలు కావాలంటూ సంప్రదిస్తున్నారని ఆయన తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రత్యేకంగా ఈ జాబ్‌మేళాను నిర్వహిస్తే.. ఇందులో పాల్గొనకుండా పలు కంపెనీలను కొందరు అడ్డుకున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం చేయాల్సిన ఈ జాబ్‌మేళా కార్యక్రమాలు.. తాము ముందుకొచ్చి చేస్తున్నామని యువతకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత కృషి చేసి కర్నూల్లో పరిశ్రమలు ఏర్పాటుచేయిస్తానని హామీ ఇచ్చారు. ఒక్క కంపెనీ వచ్చినా వేలాదిగా ఉద్యోగాలు వస్తాయని చెప్పారు. ఇప్పుడున్న రాజకీయ నాయకులు యువత భవిష్యత్తు గురించి ఆలోచన చేయడం లేదని టి.జి భరత్ విమర్శించారు. యువత మేల్కోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్.డి.ఆర్ యూత్ శివ, జనార్ధన్, కంపెనీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## సర్వేయర్ అల్లప్పపై చర్యలు తీసుకోవాలి



**పెద్దకడబూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

రీసర్వే చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్న గ్రామ సర్వేయర్ అల్లప్పపై తహశీల్దార్ చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్ద కడబూరులోని సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకడబూరు మండలంలో సబ్ డివిజన్ కోసం చాలా మంది రైతులు చలానా కట్టారని, కానీ సమస్యలను పరిష్కరించకుండా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు ఆరోపించారు. మండలంలో భూములను సర్వే చేయాలంటే డబ్బులు ఇస్తేనే భూములను కొలుస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. గ్రామ సర్వేయర్ పేద రైతుల కడుపుకొడుతున్నారని విమర్శించారు. తక్షణమే అవినీతి గ్రామ సర్వేయర్ అల్లప్ప పై తాహశీల్దార్ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

## శ్రీ భక్త కనకదాసు విగ్రహ ఏర్పాటుకు తిక్కారెడ్డి రూ. 50వేలు విరాళం



**పెద్దకడబూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో కురుబ సోదరులు ఏర్పాటు చేయనున్న శ్రీ భక్త కనకదాసు విగ్రహానికి మంత్రాలయం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ తిక్కారెడ్డి తరుపున రూ. 50 వేలు నగదును విరాళంగా బుధవారం గ్రామ నాయకులు వీరేష్ గౌడ్ ఆధ్వర్యంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్ రెడ్డి చేతుల మీదుగా గ్రామ పెద్దలకు అందజేశారు. మంత్రాలయం నియోజకవర్గంలో కురువ, కురుబ సోదరులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివ, చంద్ర, బద్రి, బ్రహ్మయ్య, కురువ నాగప్ప, లక్ష్మయ్య, సీతప్ప, నర్సింహులు, తిక్కయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పది రోజుల్లో కలెక్టరేట్ మరమ్మత్తుల పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి .సృజన



**కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర):**

జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. సృజన కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మతులను పర్యవేక్షించారు. రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ ను వెంటనే పనులు పూర్తి చేసే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బుధవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరుగుతున్న మరమ్మత్తు పనుల ను కలెక్టర్ పర్యవేక్షించారు. కలెక్టరేట్ కార్యాలయం లో సునయన ఆడిటోరియం నందు జరుగుతున్న మరమ్మత్తుల పనులను నిశితంగా పరిశీలించారు , ఏ.వో.కార్యాలయ గదులు మరియు అన్ని సెక్షన్ల గదులలో జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. మరమ్మతులకు ఇచ్చిన సమయం పూర్తి కావస్తున్న పనులు మందకొడిగా సాగుతున్న విషయాన్ని గ్రహించిన కలెక్టర్ అవసరమైతే ఇంకా ఎక్కువ సంఖ్యలో పని వారిని తీసుకుని వచ్చి కేవలం పది రోజులలో అప్పగించిన పనులు అన్నీయు పూర్తి చేయాలని, ప్రతిరోజు జరుగుతున్న పనులు మరియు పూర్తి అయిన పనుల వివరాలు తెలియజేయాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ని ఆదేశించినారు. ఈ కార్యక్రమం లో జిల్లా రెవెన్యూ అధికారి కే. మధుసూదన్ రావు, రోడ్లు భవనాల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్, కలెక్టరేట్ ఏ.వో. శ్రీనాథ్, కాంట్రాక్టర్, రోడ్లు భవనాల శాఖ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

## కారు ప్రమాదంలో మమతకు స్వల్ప గాయాలు

**కోల్‌కతా,జనవరి24(శ్రీచక్ర) :**

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైనట్లు అధికారులు వెల్లడించారు. బర్ధమాన్ నుంచి కోల్‌కతా తిరిగి వస్తుండగా జరిగిన ప్రమాదంలో ఆమె తలకు స్వల్ప గాయమైనట్లు తెలిపారు. అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించేందుకు బుధవారం మధ్యాహ్నం సీఎం తూర్పు బర్ధమాన్ వెళ్లారు.

# సోలార్ పార్క్ ఏరియా గ్రామ పంచాయతీల్లో అవసరమైన పనులు చేపట్టండి





- 14వ మెగా సోలార్ పార్క్ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

**కర్నూలు, జనవరి 24 (శ్రీచక్ర):**

సోలార్ పార్క్ ఏరియా గ్రామ పంచాయతీల్లో అవసరమైన పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ మెగా సోలార్ పార్క్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ కమిటీ 14 వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో 2016 నుండి సోలార్ విద్యుత్ సంస్థ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ను విపులంగా సమీక్షించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల కోరిక మేరకు మరియు స్థానిక పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి గారి సూచనలు మేరకు పంచాయతీరాజ్ విభాగం ద్వారా దాదాపు 27 కోట్ల రూపాయల పనులు నిర్వహిస్తున్నట్లు గా, ఇందులో 19 కోట్ల రూపాయలకు యుటిలైజేషన్ సర్టిఫికెట్లు సమర్పించినట్లు అధికారులు తెలియజేశారు. ఇంకా ఐదు కోట్ల రూపాయల పనులు ప్రారంభమైనాయని వివిధ దశల్లో జరుగుతున్నట్లు కలెక్టర్ గారికి తెలియజేశారు. రూరల్ వాటర్ స్కీమ్ కు సంబంధించిన పనుల కు గాను తీసుకున్న మొత్తానికి పనులు దాదాపు పూర్తి చేసినట్లుగా సూపరింటెండ్ ఇంజనీర్ తెలియజేశారు. ఈ డబ్ల్యు ఐ డి సి విభాగము వారు 10 పనులు 45.5 లక్షల రూపాయలతో ఇచ్చిన పనులు పూర్తి చేసినట్టుగా కలెక్టర్ గారికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సోలార్ పార్క్ లోకల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, గ్రామ పంచాయతీల కోరిక మేరకు అవసరమైన పనులు చేపట్టవలసిందిగా సంబంధిత ఏజెన్సీలను ఆదేశించినారు. ఈ సందర్భంగా గ్రీన్ కో కంపెనీ మరియు ఆదానీ కంపెనీ ల వార్షిక టర్నోవర్ లో 2 శాతం నిధులు సామాజిక భాధ్యత క్రింద స్థానికంగా అభివృద్ధి పనులు చేపట్టాలి , వారు ఏ విధంగా ఎక్కడ అభివృద్ధి పనులు చేశారు వాటి వివరాలు విపులంగా వచ్చే సమావేశానికి తీసుకొని రావలసిందిగా సంబంధిత కంపెనీ అధికారులను ఆదేశించినారు. ఈ సమావేశానికి పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి , సిపిఓ హిమ ప్రభాకర్ రాజు,పంచాయతీరాజ్ ఎస్ ఈ సుబ్రహ్మణ్యం , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మద్దన్న , ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్డబ్ల్యూఎస్ నాగేశ్వర్ రావు ,ఈ డబ్ల్యూ ఐ డి సి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మీనారాయణ, సోలార్ పవర్ కార్పొరేషన్ ఇంజనీర్ ఆంజనేయులు, ఓర్వకల్లు ఎండిఓ , గ్రీన్కో, అదాని గ్రూపు అధికారులు, శకునాల గ్రామం , గని గ్రామం సర్పంచులు మరియు సంబంధిత వ్యక్తులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం ప్రభుత్వం వస్తే సమస్యలు పరిష్కరిస్తాం

- కర్నూలు టిడిపి ఇంచార్జి టి.జి భరత్



**కర్నూలు, జనవరి 24(శ్రీచక్ర):**

తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. బుధవారం కర్నూలు నగరంలోని 5వ వార్డులో బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన కరేపాకు వీధి, చిత్తారివీధి ఈద్గా, సుబ్రహ్మణ్య మఠం ప్రాంతాల్లో పర్యటించి ప్రతి ఇంటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ 6 పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ప్రజలు వార్డుల్లో కాల్వలు శుభ్రం చేయడం లేదని, విపరీతమైన దోమలు ఉన్నాయని మొరపెట్టుకున్నారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ పారిశుధ్య పనులు చేయడంలో మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వంలో నిత్యవసర సరుకుల ధరలు, కరెంటు బిల్లులు, పన్నులు పెరిగిపోయాయని చెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కర్నూల్లో తనను గెలిపిస్తే వార్డుల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ పథకాల వల్ల అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి బాలు, సురేష్, ఇంద్రజ, సుశీలమ్మ, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి, లలితమ్మ,నరేష్, అనిల్, నాగరాజు, హిదాయత్, నరేష్, వసుంధర, కార్తీక్, షఫి ఉల్లా, సికిందర్, సమీర్, అంజి, నాగరాజు, మారుతీశర్మ, తదితరులు పాల్గొన్నారు.

## కరువు సహాయక చర్యలు చేపట్టడంలో విఫలం



**పెద్దకడబూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో పాలకులు పూర్తిగా విఫలం చెందారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.నాలయణ విమర్శించారు. బుధవారం పెద్దకడబూరులో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం మండల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంవత్సరం వర్షాభావ పరిస్థితుల పంటలు పండక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. దీంతో వ్యవసాయ కూలీలకు పనులు లేక ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకులసలు వెళ్లుతున్నా ప్రభుత్వానికి ఏమాత్రం పట్టడంలే దన్నారు. ఇక్కడి ప్రాంత నాయకులకు ఎమ్మెల్యే టిక్కెట్ కోసం ఆరాట పడుతున్నారే తప్పా ప్రజలగురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వలసలతో గ్రామాలు మొత్తం ఖాళీ అవుతున్న నివారించాల్సిన ప్రభుత్వం ఆవైపుగా చర్యలు తీసుకోక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 12వారాల పెండింగ్ బిల్లులు నేటికీ చెల్లించకుంటే కూలీలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తిక్కన్న, నాయకులు హనుమంతు, వెంకటేశులు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక అయిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్

- బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు



**కలసపాడు, జనవరి 24 (శ్రీచక్ర) :**

గత ఆరు నెలల ముందు ఆన్ లైన్ ద్వారా నైజీరియా దేశానికి చెందిన సమారిటన్ థియో లాజికల్ సెమినార్ ఐ ఎన్ సి మరియు మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఎంపికకోసం ఇంటర్వ్యూ నిర్వహించారని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు తెలిపారు ఈ రోజు గౌరవ డాక్టరేట్ ఆన్ లైన్ ద్వారా అందిస్తున్నామని డాక్టర్ చక్రవర్తి తెలిపారాన్నారు. వారు మాట్లాడుతూ స్వచ్ఛందంగా గత 30 సంవత్సరాల నుండి అలుపెరగకుండా ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరియు అనాథ శవాలకు అత్యక్రియలు, కరోనా లో మాస్కులు, బద్వేల్, గిద్దలూరు లో కరోనా పేసెంట్స్ ఉన్న ఆసుపత్రులకు ఆక్షీజన్ కాన్సన్ ట్రేటర్ష్ ఆర్ట్ ఆఫ్ లివింగ్, ఐ ఎ హెచ్ వి ద్వారా అందించడం జరిగింది. మరెన్నో సేవలు ప్రజలకు ఉపయోగ పడే సేవా కార్యక్రమాలు ఎల్లప్పుడూ ప్రజలకు అనుకూలంగా ముందుండి సేవ చేస్తూ ప్రజలతో మమేకమై తలలో నాలుకలా మెదులుతూ ఎవరు పిలిచినా కాదు లేదు అనకుండా కలగలుపుకొని వెళుతున్నటువంటి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్, బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకుని కి నైజీరియా దేశానికి చెందిన సమారిటన్ థియో లాజికల్ సెమినార్ ఐ ఎన్ సి మరియు మనం ఫౌండేషన్ వారి సహకారంతో హెచ్ ఆర్ ఈ ఆర్చ్ బిషప్ అంబ్ ప్రొఫెసర్ డాక్టర్ అదే హెరాల్డ్ పి హెచ్ డి వ్యవస్థాపకులు ఛాన్స్ లర్ గుడ్ సమారిటన్ థియో లాజికల్ సెమినార్ లిమిటెడ్ వారు డాక్టరేట్ కు ఆన్ లైన్ ద్వారా ఎంపిక చేశారన్నారు. ప్రొద్దుటూరు కు చెందిన మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులైన డాక్టర్ చక్రవర్తికి, నైజీరియా దేశం వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘసేవకులు డాక్టరేట్ కు ఎంపిక అయినందులకు గిద్దలూరు, బద్వేల్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు అభిమానులు ప్రజలు మరెన్నో కీర్తి ప్రతిష్టలు పొందాలని ఆశీర్వదించి అభినందనలు తెలిపారాన్నారు. నన్ను ఇంతగా ఆదరిస్తున్న అభినందిస్తున్న గిద్దలూరు, బద్వేల్ తాలూకా ప్రజలకు ఎన్ని సార్లు నమస్కారాలు చేసి నా తక్కువే అని బి యస్ నారాయణరెడ్డి తెలిపారు.

## సమస్యలు పరిష్కరించమంటే పోలీస్ నిర్బంధాలా?

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా

**కడప సిటీ, జనవరి 24 (శ్రీచక్ర) :**



మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించమంటే పోలీసులతో నిర్బంధాలు ప్రయోగించి ఆపటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి. లక్ష్మీరాజ తెలిపారు. ఈరోజు ఆయన పని చేసే పాఠశాల ఎంపీపీ ఎస్ శివాల పల్లి హరిజనవాడ వద్దకు చెన్నూరు పోలీసులు వెళ్లి విజయవాడలో జరిగే ధర్నాకు వెళ్ళద్దని ముందస్తు నోటీసు ఇవ్వటం జరిగిందన్నారు. కార్పొరేషన్ మున్సిపల్ పరిధిలో ఉన్న ఉపాధ్యాయులను విద్యా శాఖలో కలిపిన ప్రభుత్వం, వారి సమస్యల పరిష్కారంలోనూ, విద్యారంగ సమస్యల పరిష్కారంలోను తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తా ఉంది. గతంలో అనేక పోరాటాలు చేసిన, సమస్యలు పరిష్కరిస్తామన్న అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం చేయనందుకు నిరసనగా ఈనెల 25న విజయవాడలో ధర్నా నిర్వహించడానికి పిలుపునిచ్చామన్నారు. అయితే ధర్నాలను చేసుకొనే, నిరసన తెలిపే అవకాశం లేకుండా రాష్ట్ర ప్రభుత్వము పోలీసు నిర్బంధాన్ని ప్రయోగించటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉపాధ్యాయులకు బదిలీలు లేక, పదోన్నతులు చేపట్టకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము అన్నారు. గతంలో అధికారులు పరిష్కరిస్తామని మాట ఇచ్చి, ఇప్పటివరకు అమలు చేయకపోవడానీ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలుపుకునే హక్కులను ప్రభుత్వాలు కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోకొత్త పాఠశాలలు అనేక కాలనీలలో ప్రారంభించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే జనాభా విపరీతంగా మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో పెరుగుతున్న కారణంగా నూతన పాఠశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఇప్పటివరకు ఆ చర్యలు తీసుకొక పోవటం అన్యాయం అన్నారు. అందుకోసం ఈ నెల 25న విజయవాడలో తలపెట్టిన ధర్నా ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## గణతంత్ర వేడుకలకు ఇద్దరు తెలంగాణ మహిళలు

**హైదరాబాద్,జనవరి24(శ్రీచక్ర) :**

75వ గణతంత్ర దినోత్సవం కోసం యావత్ భారత్ సిద్ధమైంది. ఢిల్లీలో జరిగే గణతంత్ర వేడుకలకు ఈ సారి 1500 మంది రైతులు వేడుకలకు హాజరవుతారు. ముఖ్య అతిథిగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ వస్తున్నారు. ఎప్పటిలాగే శకటాల ప్రదర్శన, వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇద్దరు మహిళలు రిపబ్లిక్ డే వేడుకలకు హాజరు అవుతారు. వారిలో ఒకరు స్వీపర్ నారాయణమ్మ కాగా మరొకరు మొబైల్ షీ టాయిలెట్ నిర్వాహకురాలు నాగలక్ష్మి. వీరిద్దరిని రిపబ్లిక్ డే వేడుకల కోసం జీహెచ్ఎంసీ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రతినిధులుగా ఢిల్లీ పంపించారు. నారాయణమ్మ స్వస్థలం రంగారెడ్డి జిల్లా యాచారం. గత 22 ఏళ్లుగా గ్రేటర్‌లో స్వీపర్‌గా పనిచేస్తున్నారు. బంజారాహిల్స్ కాలనీల్లో నిత్యం రోడ్లను ఊడుస్తుంటారు. సమయం దొరికితే చాలు భజన, భక్తి కార్యక్రమాలకు హాజరవుతారు.

## ఒకే కుటుంబానికి 272 ఎకరాలు భూమి ఎలా ఇచ్చారు

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్

**పోరుమామిళ్ల, జనవరి 24 (శ్రీచక్ర) :**

కాశినాయన మండల కేంద్రమైన నరసాపురం తాసిల్దార్ కార్యాలయం ఎదుట వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమిలేని నిరుపేదలందరికీ ప్రతి కుటుంబానికి ఒకటిన్నర ఎకరా భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళ వారం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్), సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లాలోని 36 మండలాలలో కాసినాయన మండలం కత్తెర గండ్ల సావిశెట్టిపల్లె ఇటుకలపాడు అక్కంగుండ్ల రెవిన్యూ పొలాలలో ఒకే కుటుంబం 32 చోట్ల 20 సర్వే నెంబర్లలో 275 ఎకరాలు ఆన్లైన్ చేయించుకొని అనుభవిస్తున్నారని, వారెవరు కూడా స్థానికంగా లేరని ఈ విషయం ఎమ్మార్వో కు ఆర్డిఓకు తెలిసినప్పటికీ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రాతపూర్వకంగా తెలియజేసిన ఇప్పటివరకు రద్దు చేయలేదని వారు తెలిపారు. 110 పేర్లతో స్థానికేతరులు పెద్ద ఎత్తున కాసినాయ మండలంలో భూములు ఆన్లైన్ చేయించుకొని హైదరాబాదు విజయవాడ ప్రొద్దుటూరు కడప ప్రాంతాల్లో ఉంటూ ఉన్నారని ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా అనేక పర్యాయాలు తీసుకెళ్లిన పినామీ పేర్లతో అనుభవిస్తున్న ప్రభుత్వ భూములను భూమిలో నిరుపేదలకు అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ప్రభుత్వ భూమిలో గత 20 సంవత్సరాలుగా భూమి లేని నిరుపేద దళితులు పెడుతున్న వారి పేరును అడంగల్ లో ఎక్కించకుండా రెవెన్యూ సిబ్బంది దాటివేస్తోందని ఇది సుప్రీంకోర్టు తీర్పుకో భిన్నమైన వైఖరిని వారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం వి.అన్వేష్, వ్యవసాయ కార్మిక సంఘం స్థానిక నాయకులు పోలయ్య గురయ్యా తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం వైసీపీ హయాంలోనే

- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

మానిఫెస్టో హామీలను పూర్తిగా అమలు చేసిన ఘనత వైసీపీ దే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక వైఎంఆర్ కాలనీ ఆంజనేయ స్వామి గుడి వద్ద 3,4,5,6 వార్డులకు సంబంధించి ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ ఆసరా కార్యక్రమంలో పాల్గొని అక్కడే ఏర్పాటుచేసిన మెప్మా బజార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం మానిఫెస్టో లో ఇచ్చిన హామీలు 95 శాతం అమలు చేశామన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, సంక్షేమం అందించామన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి వ్యత్యాసం గమనించాలని తెలిపారు. ప్రస్తుతం వైఎస్ఆర్ ఆసరా తో డ్వాక్రా మహిళలకు 4వ విడత నిధులు విడుదల చేసి, వారికి ఆసరాగా నిలిచామన్నారు. రానున్న ఎన్నికలలో తమ ప్రభుత్వం ద్వారా సంక్షేమం, అభివృద్ధి జరిగి వుంటేనే తమను తిరిగి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మూడో వార్డ్ ఇంచార్జ్ కృష్ణార్జున రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ వరికూటి ఓబుల్ రెడ్డి, ఆరో వార్డు కౌన్సిలర్ జయంతి, రాయలసీమ పోలీస్ కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్ల నాగ శేషారెడ్డి, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు కామిశెట్టి బాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, మున్సిపల్ కమిషనర్ వెంకటరమణయ్య, మెప్మా పీడీ కెజీయా, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వైఎస్ఆర్సిపి మహిళా నాయకురాళ్లు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# టీడీపీ, వైసీపీ పాలనా వ్యత్యాసాలను ప్రజలు గమనించాలి

- ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలు గుర్తించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన స్థానిక 7వ వార్డు స్వరాజ్య నగర్ లో 27 లక్షల రూపాయల వ్యయంతో సిసి రోడ్డు, కాలువల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ అభివృద్ధి కోసం వైసీపీ ఎల్లవేళల కృషి చేస్తోందని వివరించారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన నాలుగున్నర సంవత్సరాల కాలంలో, మున్సిపల్ పాలకవర్గం ఏర్పాటైన రెండున్నర సంవత్సరాల కాలంలో 7వ వార్డులో 90 లక్షలతో అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. గత పాలకులు విస్మరించిన ఎన్నో అభివృద్ధి పనులు తాము పూర్తి చేశామన్నారు. జగన్ పాలనలో అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. అమృత్ పథకం కింద ప్రతి ఇంటికి త్రాగు నీరు అందుతోందన్నారు. కావున జరిగిన అభివృద్ధిని గుర్తించి ప్రజలు రానున్న ఎన్నికలలో ఓటేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మిదేవి నాగరాజు, కౌన్సిలర్ గుర్రం లావణ్య, తదితర కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు చేయండి!

- అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్





**కడప, జనవరి 24 (శ్రీచక్ర) :**

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణకు చేయాల్సిన ముందస్తు ఏర్పాట్లపై అదనపు ఎస్పీ కృష్ణారావు,డిఆర్వో గంగాధర్ గౌడ్ ..లతో కలసి అన్ని శాఖల అధికారులతో జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ..ఈ నెల 26న స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకల్లో.. జెండా వందన కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను, వేదికను అందంగా అలంకరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, స్వాతంత్ర సమర యోధుల కుటుంబ సభ్యులు, ఇతర అతిథులను వేడుకలకు ప్రత్యేకంగా ఆహ్వానించాలని సంబందిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి హాజరైన వారికి తాగునీటిని సరఫరా, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయాలని కడప మునిసిపల్ కమీషనర్ ను ఆదేశించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాల సంక్షేమ పథకాలు, అభివృద్ధికి సంబంధించి జిల్లాలో సాధించిన ప్రగతిని చాటిచెప్పేలా శకటాలు, ఎగ్జిబిషన్ స్టాళ్ళను ఏర్పాటు చేయాలని డిఆర్డీఏ, డ్వామా, హార్టికల్చర్, ఏపీఎంఐపీ, డియంహెచ్ఓ, మెమ్మా, ఐసిడిఎస్, అగ్రికల్చర్, పంచాయత్ రాజ్,హౌసింగ్,విద్యా శాఖ,విద్యుత్, ట్రాన్స్పోర్ట్, అనిమల్ హస్బండరి, ఫారెస్ట్,పోలీస్, ఫైర్,స్పోర్ట్స్ డెవలప్మెంట్,సెరి కల్చర్,హండ్లుమ్స్ తదితర శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఉదయం పెరేడ్ మైదానంలో, సాంస్కృతిక కార్యాక్రమాల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను కన్నుల పండువగా సాగేలా సంసిద్ధం చేయాలని డీఈవోను ఆదేశించారు. పెరేడ్ మైదానంలో రంగు కాగితాలు, పూల అలంకరణతో శోభాయమానంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో మధుసూదన్, డ్వామా పీడి యదుభూషన్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.నాగరాజు,డిపివో ప్రభాకర్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి సరస్వతి, బిసి కార్పొరేషన్ ఈడి డా. బ్రహ్మయ్య, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, డీఈవో రాఘవరెడ్డి,జడ్పి సీఈఓ సుధాకర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జేడి నాగేశ్వరరావు,సర్వ శిక్ష అభియాన్ ప్రభాకర్ రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు జగన్ రెడ్డి మోసం

**టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి**

**కడప సిటీ, జనవరి 24 (శ్రీచక్ర) :**



ప్రతి ఏడు జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్ష పైబడి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చి జగన్ రెడ్డి నిరుద్యోగ యువతను మోసం చేశారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. నగరంలోని ఏడవ డివిజన్ లో బుధవారం బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని, టిడిపి, జనసేన నాయకులు, కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి రెడ్డప్ప గారి మాధవి ఆధ్వర్యంలో నిర్వహించారు. టిడిపి మేనిఫెస్టో పథకాల కరపత్రాలను స్థానికులకు పంపిణీ చేసి, పథకాల లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు రెండుసార్లు ఆర్భాటంగా శంకుస్థాపన చేసి ఏమి చేశారని, నిరుద్యోగ యువతను మోసం చేయడం కాదా అని ఆయన ప్రశ్నించారు. బాబు తోనే జాబు గ్యారెంటీ అని యువత గ్రహించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా వేలాది మందికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుది అన్నారు. ఉక్కు పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా వేలాదిమందికి ఉద్యోగాలు, పరోక్షంగా మరెందరికో ఉపాధి లభించేది అన్నారు. యువత రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, చంద్రబాబుకు పట్టం కట్టాలని ఆయన కోరారు. జనసేన జిల్లా ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం బాగు కోసమే టిడిపి, జనసేన కలిశాయన్నారు. చంద్రబాబు తోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# యువత చెడు మార్గాలలో ప్రయాణించరాదు

- జీవన్ జ్యోతి కరస్పాండెంట్ అమర్నాథ్ రెడ్డి





**ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

విద్యార్థులు చైతన్యవంతులు కావాలని జీవన జ్యోతి విద్యాసంస్థల కరస్పాండెంట్ అమరనాథరెడ్డి సూచించారు. బుధవారం నవ సమాజ నిర్మాణం కోసం ఓ యువత మేలుకో పేరుతో జీవన జ్యోతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో వన్ టౌన్ సర్కిల్ నుండి విజయకుమార్ సర్కిల్, రాజీవ్ సర్కిల్ మీదుగా శివాలయం సర్కిల్ వరకు ఈ ర్యాలీ సాగింది. పట్టణంలోని జూనియర్ కాలేజి విద్యార్థులు దాదాపు 10,000 మందితో భారీ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన జ్యోతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు గురుదేవ్ రామిరెడ్డి, కరస్పాండెంట్ అమరనాథరెడ్డి మాట్లాడుతూ ఓ యువత మేలుకో పేరుతో తాము నిర్వహించే ఈ ర్యాలీ ముఖ్య ఉద్దేశం యువత చెడు వ్యసనాలు, జూదం బారిన పడకుండా కాపాడుకునే విధానంలో తల్లిదండ్రుల పాత్ర, విద్యావిధానంలో స్కూళ్లు, కాలేజీ ల పాత్ర వుందన్నారు. యువత వ్యసనాలు, అసాంఘిక కార్యక్రమాల జోలికి వెళ్లకుండా జాగ్రత్తగా వుండాలని వివరించారు. సినిమాలు అధికంగా చూడటం, సెల్ ఫోన్ లో ఆటలు ఆడటం వలన ఇబ్బందులు వున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిరణ్ కుమార్, ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలల అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి ప్రారంభం కానున్న ఓం శాంతి భవన్ వార్షికోత్సవ వేడుకలు




**ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

నేటి నుంచి మోడంపల్లె ఓం శాంతి భవన్ లో వార్షికోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బికె పావని తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆమె మాట్లాడుతూ పట్టణంలోని మోక్షగుండం వీధిలోని ఓం శాంతి భవన్ ప్రారంభమై 40 సంవత్సరములు, మోడంపల్లె ఓం శాంతి భవన్ ఏర్పాటై సంవత్సరం పూర్తయిన సందర్భంగా నేటి నుంచి 28వ తేదీ వరకు మోడంపల్లె కెఎంహెచ్ ఫంక్షన్ హాల్ నందు జరుగుతాయని వివరించారు. 25వ తేదీ పుర ప్రముఖులచే ప్రారంభోత్సవ కార్యక్రమం, ఓం శాంతి సేవా కార్యక్రమాల వివరణ, 26న సాయంత్రం శాంతి యాత్ర 108 కలశాలు, ఓం శాంతి జెండా లతో ప్రదర్శన, 27న రూబీ జూబ్లీ ఉత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు, 28న ముగింపు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారీలు నిర్మల, గీతా, వెంకట సుబ్బారెడ్డి, మోహన్ రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ చేతుల మీదుగా సీఎంఆర్ చెక్కులు పంపిణీ



**ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

పేదల ఆరోగ్యానికి సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీరాములపేటలోని ఆయన కార్యాలయంలో సుమారు 3.5 లక్షల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి, కడప ఎంపీ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన ముగ్గురు తమ వైద్యానికి అయిన ఖర్చులకు ప్రభుత్వం సీఎం సహాయనిధి నుండి మంజూరు చేసిన సుమారు 3.5 లక్షల రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశామన్నారు. పేదల ప్రజల ఆరోగ్యం కోసం ఆరోగ్య శ్రీ, ఆరోగ్యశ్రీ లో లేని చికిత్సలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఇస్తూ పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్న ఘనత వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోదరుడు ఆర్. ప్రసాద్, నీలపాల రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం లారీ బోల్తా



**కలసపాడు, జనవరి 24 (శ్రీచక్ర) :**

అదుకులోడుతో వెళుతున్న మద్యం లారీ ప్రమాదవశాత్తుబోల్తా పడింది. కడప జిల్లా కలసపాడు మండలం చింతలపల్లె గ్రామ సమీపంలో మద్యం లారీ బోల్తా ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణం నష్టం జరగలేదు. మద్యం లారీ రేణిగుంట నుండి ఒంగోలుకు మద్యం సరఫరా చేస్తున్న లారీ చింతలపల్లి గ్రామ సమీపంలోకి రాగానే రోడ్డుకు ఇరువైపులా తూము ఉండడంతో ఎదురుగా బండి రావడంతో సైడు గుంత కనపడక పోవడంతో ప్రమాదం జరిగిందంటున్న డ్రైవర్ సంఘటన స్థలానికి వెళ్లి విచారణ చేపట్టిన కలసపాడు పోలీసులు.

# వ్యవసాయ రంగాన్ని లాభాల బాటలో నడిపించాలి




- జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశంలో జేసీ జి.గణేష్ కుమార్

కడప, జనవరి 24 (శ్రీచక్ర) :

వ్యవసాయ, అనుబంధ రంగాలను మరింత లాభాల బాటలో నడిపించి.. రైతులను ఆర్థికంగా బలోపేతం చేయాలని.. జేసీ జి. గణేష్ కుమార్.. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన హాలులో.. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మన్ పి. శివ ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జేసీ గణేష్ కుమార్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారుదారు ఇరగంరెడ్డి తిరుపాల్ రెడ్డి, డిసిసి బ్యాంకు చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ రాణి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జేసీ గణేష్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల ద్వారా.. రైతులకు విస్తృతమైన సేవలు అందివ్వాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ప్రోత్సహకాల కారణంగా సాధారణ సాగుబడి విస్తీర్ణ లక్ష్యాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో సాధారణ సాగు విస్తీర్ణం 1.49 లక్షల హెక్టార్లకు గాను 99,230 హెక్టార్లలో సాగు చేయడం జరిగిందన్నారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి రబి సీజన్లో ఈ క్రాప్ నమోదు కింద 97.92 శాతం నమోదైనట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి ఖరీఫ్ రబి సీజన్లో 2,28,530 మంది రైతులకు గాను 81 శాతం క్రాప్ లోన్, టర్మ్ లోన్ మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 2022 సం.గాను క్రాప్ ఇన్సూరెన్స్ కింద 78,659 రైతులకు వెదర్ బేస్డ్ స్కీం కింద 2035046987 రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తోందన్నారు గ్రామాల వారీగా.. ఆర్బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు సీజన్ వారీగా ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటికి ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువుల వాడకం మొదలైన ప్రక్రియల నిర్వహణపై.. ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేసారు. రాష్ట్ర ఉద్యాన సలహాదారు, జిల్లా వ్యవసాయ సలహా బోర్డు చైర్మెన్ పి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలన కొనసాగుతొందన్నారు. రైతులకు సబ్సిడీ కింద పనిముట్లు సరఫరా కొరకు వైయస్సార్ జిల్లా ద్వారా వ్యవసాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. అంతకు ముందు.. వ్యవసాయ శాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ శాఖల శాఖలు సాధించిన ప్రగతిని, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల అమలను, ఆర్బికేల సేవలను సమావేశంలో వివరించారు. జిల్లా వ్యాప్తంగా.. ఇప్పటికే నిర్వహించిన మండల వ్యవసాయ సలహా మండలి సమావేశాలలో చర్చించిన అంశాల ప్రతిపాదనలను, గత జిల్లా వ్యవసాయ సలహామండలి సమావేశంలో బోర్డు సభ్యుల నివేదికలను.. పరిశీలించిన బోర్డు వాటిని ఆమోదం తెలపడం జరిగింది. అలాగే.. గత సంవత్సరం డిసెంబర్ నెల అందు కురిసిన అధిక వర్షాలకు జిల్లా నందు 7521 మంది రైతులకు 4275.488 హెక్టాలలో వివిధ రకాల పంటలు నష్టం జరిగిందని ఇందుకుగాను రూ 7.01 కోట్ల నష్టపరిహారం అవసరమని ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. గత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన.. పలు అంశాలకు సంబంధించి ఆయా శాఖల అధికారులు వివరణలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వరరావు, ఎపిఎంఐపీ పీడి రవీంద్రరెడ్డి, సీఎంఎన్ఎఫ్ (ప్రకృతి వ్యవసాయం) డిపిఎం రామకృష్ణ, ఆత్మ పీడి విజయ కుమారి, డీసిఓ సుభాషిణి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, మైనర్ ఇరిగేషన్ అధికారులు, పట్టు పరిశ్రమ శాఖ ఎడి శ్రీనివాసుల రెడ్డి, ఉద్యానశాఖ, మత్స్యశాఖ, సహకార, సివిల్ సప్లై, వ్యవసాయ సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు క్రీడాకారుల కర్మాగారం కావాలి



- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 24 (శ్రీచక్ర) :

గెలుపోటములు సమానంగా తీసికొనే తత్వం క్రీడల ద్వారానే అలవరుతుందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలి పారు. బుధవారం స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం క్రీడల కోసం అధిక నిధులను వెచ్చించిందని తెలిపారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా విద్యా, క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వలేదని, కానీ వైసీపీ ప్రభుత్వ హయాంలో అమ్మబడి, నాడు నేడుతో విద్య, ఆడుదాం ఆంధ్ర పేరుతో క్రీడలకు ప్రాధాన్యత ఇచ్చి నూతన ఒరవడికి తెర లేపిందని వివరించారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక స్థిరత్వం, గెలుపోటములు సమానంగా స్వీకరించే తత్వం అలవరుతుందని సూచించారు. గతంలో తల్లిదండ్రులు పిల్లలను క్రీడలకు ప్రోత్సాహించే వారని, ప్రస్తుతం అలాంటి స్థితి లేదని, కావున తిరిగి ప్రోత్సాహించాలని వివరించారు. ఆటల్లో రాణించిన విద్యార్థులకు ఉద్యోగావకాశాలు వుంటాయన్నారు. తాను గతంలో తొలి సారి ఎమ్మెల్యే గా గెలిచిన సమయంలో 50 లక్షల స్వంత నిధులతో అభివృద్ధి చేశానని గుర్తు చేశారు. విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. ప్రొద్దుటూరు క్రీడాకారులను ఉత్పత్తి చేసే కర్మాగారం కావాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే గా క్రీడాకారులను ప్రోత్సాహిస్తానని తెలిపారు. రానున్న ఎన్నికలలో వైసీపీ తిరిగి అధికారంలోకి వచ్చి, తాను ఎమ్మెల్యే గా గెలిచి ప్రొద్దుటూరు లో స్టేడియం నిర్మిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య, కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలను స్వేచ్ఛగా నిర్వహించేందుకు చర్యలు





- జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్

కడప, జనవరి 24 (శ్రీచక్ర) :

రానున్న సార్వత్రిక ఎన్నికలను స్వేచ్ఛగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశిక్ పేర్కొన్నారు. మంగళవారం జిల్లాలోని సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ కు మూడవ విడత శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఎస్.పి సిద్దార్థ్ కౌశల్ స్థానిక ఉమేష్ చంద్ర కల్యాణ మండపంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సెక్టార్ పోలీసు అధికారి ఇంతకు మునుపు జరిగిన ఎన్నికలలో ఏదైనా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఎలక్షన్ సంబంధిత గొడవలు, కొట్లాటలు, ఎలక్షన్ మెటిరియల్ ధ్వంసం చేసిన ఘటనలు, ఎలక్షన్ అధికారులపై దాడులు, ఏకపక్షంగా ఎన్నికలు జరిగిన ప్రదేశాలు ,ఎన్నికలలో ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి వారిని ఓటింగ్ లో పాల్గొనకుండా చేసిన సంఘటనలు ఉంటే వాటిని గుర్తించాలని ఆదేశించారు. అలాంటి సంఘటనలకు పాల్పడిన వారిని గుర్తించి సెక్టార్ ఆఫీసర్ / సెక్టార్ మెజిస్ట్రేట్ గారికి దుర్భలమైన ప్రదేశాలను గుర్తించడంలో సహాయకారిగా ఉండాలన్నారు. సెక్టార్ ఆఫీసరు, సెక్టార్ మెజిస్ట్రేట్, సెక్టారు మ్యాప్ , రెవెన్యూ మ్యాప్ తయారు చేయునపుడు వారికి పోలీసు సెక్టార్ ఆఫీసరు సహాయ పడాలని ఆదేశించారు. ముఖ్యమైన, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, గ్రామాలను సెక్టారు మెజిస్ట్రేట్, సెక్టార్ ఆఫీసర్స్ క్రమం తప్పకుండా సందర్శించి, ఎన్నికలకు సంబంధించిన ముఖ్య విషయాలపై సమాచారం సేకరించి పై అధికారులకు తెలియచేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమాచార వ్యవస్థను మెరుగుపర్చుకొని సమస్యలు సృష్టించే వ్యక్తులను ముందస్తుగా గుర్తించి వారిని బైండోవర్ చేయాలని ఆదేశించారు. సమస్యాత్మక, అతి సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో తుపాకుల లైసెన్సులను పరిశీలించాలన్నారు. సమిష్టి కృషి, సమన్వయంతో మద్యం, గంజాయి, నాటుసారా అక్రమ రవాణను నియంత్రించాలని, తరచూ కార్డన్ సెర్చ్ నిర్వహించాలన్నారు. చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయాలని, వాహనాల తనిఖీ ముమ్మరం చేయాలని ఆయన కోరారు. శిక్షణా కార్యక్రమంలో భాగంగా పలువురు పోలీస్ అధికారులు సెక్టార్ పోలీస్ ఆఫీసర్స్ కు ఉపన్యాసం ఇచ్చారు. డి.టి.సి ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ రెడ్డి ఎన్నికల నేరాలపై అవగాహన కల్పించారు. ఐ.పి.సి లో ఏ నేరానికి ఎంత శిక్ష ఉంటుందో వివరించారు. కడప టూ టౌన్ సి.ఐ తబ్రేజ్ అహ్మద్ ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని గురించి వివరించారు. డి.టి.ఆర్.బి ఇన్స్పెక్టర్ రాజా ప్రభాకర్ వల్నరబులిటీ, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లు, పోలింగ్ లొకేషన్స్, గ్రామాలూ ఎలా గుర్తించాలో వివరించారు. మైదుకూరు డి.ఎస్.పి వంశీధర్ గౌడ్ ఎన్నికల సమయంలో, ఎన్నికల తర్వాత నమోదు చేసిన కేసుల్లో కోర్టులో కొన్ని ఎందుకు వీగిపోయాయో వివరించారు. పులివెందుల డి.ఎస్.పి వినోద్ కుమార్ మాట్లాడుతూ పోలింగ్ కు ముందు చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, 107 సిఆర్ పిసి నుండి 110 సిఆర్ పిసి వరకూ గల సెక్షన్ల క్రింద ఎన్నికల సమయంలో తర్వాత అల్లర్లు, సమస్యలు సృష్టించేవారిని గుర్తించాలని, పాత నేరస్థులను బైండ్ ఓవర్ చేయాలన్నారు. అదనపు ఎస్.పి (అడ్మిన్) తుషార్ డూడి ఐ.పి.ఎస్, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, జిల్లాలోని డి.ఎస్.పి లు, నోడల్ పోలీస్ అధికారులు, సి.ఐ లు, నియోజకవర్గాల వారీగా సెక్టార్ పోలీస్ ఆఫీసర్లు, ఎస్.బి పోలీస్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఆసరా కాదు, టోకరా

- ఇచ్చింది గోరంత, దోచుకునేది కొండంత
- టీడీపీ రాష్ట్ర నాయకుడు బాలిశెట్టి హరిప్రసాద్



కడప సిటీ, జనవరి 24 (శ్రీచక్ర) :

ఆసరా పేరుతో డ్వాక్రా మహిళలకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి టోకరా పెట్టారని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలిశెట్టి హరిప్రసాద్ మండిపడ్డారు. నగరంలోని హరి టవర్స్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో కోటి మంది మహిళలు ఒక్కొక్కరు రూ, 20 వేలు లబ్ధి పొందారని, జగన్ రెడ్డి పాలనలో రూ, 15 వేలకు తగ్గించారని ఎత్తిచూపారు. రాష్ట్రంలో కోటి 14 లక్షల మంది డ్వాక్రా మహిళలు ఉంటే 79 లక్షలకే కుదించి, 35 లక్షల మందికి ఈ ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. మద్యం రేట్లు పెంచి, మందుబాబుల కష్టార్జితాన్ని జగన్ రెడ్డి దోచుకున్నారని విరుచుకుపడ్డారు. సొంత చిన్నాన్న వైఎస్ వివేక హత్య హంతకుల్ని రక్షిస్తూ, పిన్నమ్మకు ద్రోహం చేస్తున్న జగన్ రెడ్డి మహిళా ద్రోహి కాదా అని ఆయన ప్రశ్నించారు. సంక్షేమ పథకాల పేరుతో ఇచ్చేది గోరంత, పన్నుల పేరుతో దోచుకునేది కొండంత అని విమర్శించారు. సెంటు పట్టాలో ఇండ్ల నిర్మాణం పేరుతో మహిళలను అప్పులపాలు చేసిన ఘనత జగన్ రెడ్డి దేనని, కిడ్కో ఇండ్లు ఇంతవరకు లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. దేశం అధికారంలోకి వచ్చి ఉంటే మూడు వేల ఇండ్లు లబ్ధిదారులకు అంది ఉండేవి అన్నారు. అంగన్వాడీలకు రూ, 1000 పెంచడానికి మహిళలను రోడ్లెక్కించారని, ఇదేనా మహిళ ఆసరా అని ఆయన నిలదీశారు. 20 22 లోనే మహిళలపై 25, 503 నేరాలు, 601 అత్యాచారాలు జరిగాయని చెప్పారు. దేశవ్యాప్తంగా మహిళలపై జరిగే నేరాల్లో, ఆంధ్రప్రదేశ్ లో మూడవ వంతు జరుగుతున్నాయని, దిశా చట్టం ప్రచారార్భాటానికే పరిమితమైందని అన్నారు. ఏపీలో 1,33,447 మంది మహిళలు వ్యభిచార కూపంలో చిక్కుకున్నారని సర్వేలో వెల్లడైందని, మహిళలను ఉద్ధరించానని జగన్ రెడ్డి చెప్పుకోవడం, మహిళలను మోసం చేయడానికే అన్నారు. మహిళలు ఎన్నికల్లో జగన్ కు బుద్ధి చెప్పటం ఖాయమని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బలిజ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, గంధం మోహన్ బాబు, అమీర్, కాసిం తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభలో పోటీకి టీడీపీపై ఒత్తిడి

వైసిపికి చెందిన 50మంది ఎమ్మెల్యేలు అనుకూలం

అమరావతి,జనవరి24(శ్రీచక్ర) :

రాజ్యసభ ఎన్నికలపై తెలుగుదేశం సీనియర్ నేత, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన అమరావతిలో మీడియాతో మాట్లాడుతూ రాజ్యసభ ఎన్నికల్లో టీడీపీ తరఫున అభ్యర్థిని నిలబెట్టాలని వైసీపీలో కొందరు ఎమ్మెల్యేలు మమ్మల్ని అడుగుతున్నారన్నారు. అభ్యర్థిని నిలబెడితే టీడీపీకి ఓటేసి గెలిపిస్తామని 50 మంది ఎమ్మెల్యేలు తమతో సంప్రదిస్తున్నారన్నారు. గంటా శ్రీనివాసరావు చేసిన రాజీనామా విషయంలో మూడేళ్ల పాటు స్పీకర్, సీఎం గాడిదలు కాస్తున్నారా..? అని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రశ్నించారు. సీఎం జగన్ భయపడుతున్నారని.. అందుకే ఆయన రాజీనామాను ఇప్పుడు ఆమోదించారని విమర్శించారు. మూడేళ్లుగా పెండింగులో ఉన్న రాజీనామాను ఎందుకు ఆమోదించ లేదని ప్రశ్నించారు. ఏపీ రాష్ట్రం బాగుండాలని పార్టీలో చాలా మంది చేరుతున్నారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి వ్యాఖ్యానించారు.

# ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం





**కనిగిరి, జనవరి 24 (శ్రీచక్ర) :**

జాతీయ బాలిక దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం కనిగిరి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు కనిగిరి జడ్జి,మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె. భరత్ చంద్ర నేతృతంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్,కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, సార్డ్స్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి అధ్యక్షతన లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం,బాలికల సాధికారత,బాల్య వివాహాలు నిషేధం, పోషకాహార లోపం,లింగ ఆధారిత హింస నుండి బాలికలను రక్షించేందుకు బాలికల హక్కుల పరిరక్షణపై అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న అసమానతల గురించి అవగాహన కల్పించేందుకు ప్రతి ఏటా జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారని అన్నారు.విద్య,ఆరోగ్యం, పోషకాహారంలో సమాన అవకాశాల కోసం మాత్రమే కాకుండా బాలికలు వారి హక్కుల గురించి అవగాహన కలిగివుండాలని తెలిపారు.బాల్య వివాహాలు, వివక్ష, బాలికలపై హింస వంటి సమస్యలపై పరిష్కరించేందుకు ప్రభుత్వం తో పాటు స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయని తెలుపుతూ బాలికలు ఎదుగుదలకు ప్రభుత్వం చేపట్టిన పథకాలపై అవగాహన కలిగించారు.బేటి పడావో బేటి బచావో కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయురాలు కె. విజయలక్ష్మి అవగాహన కల్పించారు.ఎస్.బి.సి.సి సెల్ సభ్యులు కిరణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థినిలు ఉన్నత చదువులు చదువుకోవడం ద్వారా తమ కాళ్లపై తాము సగర్వంగా నిలబడవచ్చు అన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. విద్యార్థినిలు శుభ్రతను పాటించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అన్నారు.అనంతరం విద్యార్థినిలతో భేటీ పడావో బేటీ బచావో పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఆర్ బాలికల కళాశాల ప్రిన్సిపాల్ వెంకట రెడ్డి, పారా లీగల్ వాలంటీర్,ఎస్బిసిసి సెల్ జిల్లా సభ్యులు,గుడ్ హెల్ప్ రమేష్ బాబు, ఉపాధ్యాయులు, సోషల్ వర్కర్ సలోమి,పాఠశాల బాలికల ప్రతినిధులు,న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దారపనేని వెంటే మేమంతా



**కనిగిరి, జనవరి 24 (శ్రీచక్ర) :**

కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగళ్లదిన్నె గ్రామస్తులు మల్లెబోయిన బాలె బ్రహ్మం, ఎంపీటీసీ బొట్ల నాగార్జున బుధవారం కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తో మేమంతా మీ వెంటే ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. గత 25 సంవత్సరాలుగా కీర్తిశేషులు ఇరిగినేని తిరుపతి నాయుడు రాజకీయ ప్రస్థానం నుండి, ఐదు శాసనసభ ఎన్నికల్లో, ఐదు ఎంపీటీసీ ఎన్నికల్లో, మీ అండదండలతో నాలుగు ఎంపీటీసీలను గెలిపించుకున్నాం. అదేవిధంగా సర్పంచులను కూడా మీ సహాయ సహకారాలతో గెలిపించుకున్నాం. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో మీరు ఏ అభ్యర్థిని బలపరిచిన ఆ అభ్యర్థికి మా పూర్తి మద్దతు ఉంటుందని, మేమంతా మీ బాటలో ఉంటామని, మీరే మాకు మార్గదర్శి అని, అంతేకాకుండా మండలంలో మా బంధుమిత్రులను కూడా కలుపుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు. మల్లె బోయిన బాల బ్రహ్మయ్య యాదవ్, బోట్ల నాగార్జున యాదవ్ ఎంపీటీసీ, బొట్ల కోటేశ్వర యాదవ్, బొట్ల నాగేశ్వరరావు యాదవ్, బొట్ల నాగేంద్రబాబు యాదవ్, మల్లె బోయిన శివ యాదవ్, మండ్ల మాలకొండయ్య యాదవ్, ఒంటెలి నాగార్జున యాదవ్, దాసరి నారాయణరావు యాదవ్, మట్లే బాలయ్య యాదవ్, మేకల బాలు యాదవ్, నల్లగట్ల మల్లికార్జున యాదవ్, బొట్ల నాగయ్య యాదవ్, మల్లె బోయిన కృష్ణయ్య యాదవ్, మల్లె బోయిన కిషోర్ యాదవ్ తీర్మానం చేసిన వారిలో ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

- ప్రమాదాలను అరికట్టాలి : డిపిటిఓ సుధాకర్



**కనిగిరి, జనవరి 24 (శ్రీచక్ర) :**

డ్రైవర్ ల దినోత్సవం మరియు రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ప్రజా రవాణా శాఖ, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి డిపోలో డ్రైవర్లకు డిపో మేనేజర్ బి. శ్రీమన్నారాయణ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రకాశం జిల్లా ప్రజా రవాణా శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పట్టణ,గ్రామ ప్రజలను,ఉద్యోగుల్ని, విద్యార్థులను, వృద్ధులను, పిల్లలను మొదలగు ప్రయాణికులను సమయానికి ఇంటి గుమ్మం నుండి గమ్యానికి సురక్షితంగా చేరుస్తూ ప్రయాణికుల మన్ననలు పొందుతున్న డ్రైవర్ ల పాత్ర అభినందనీయం అన్నారు. డ్రైవర్ సేవలు వెలకట్టలేమని ప్రమాద రహిత డ్రైవర్లను భద్రత హీరోలుగా అభివర్ణించారు.రహదారి నియమాలు,సురక్షిత డ్రైవింగ్ గురించి డ్రైవర్లకు తెలియజేశారు.రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని అవగాహన కలిగించారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడటం చేయరాదు.ఆరోగ్యంపై ప్రభావితం చేసే మద్యం లేదా మందులకు దూరంగా ఉండాలని తెలిపారు. ప్రమాదాలను నిరోధించడానికి ట్రాఫిక్ చట్టాలను పాటించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అవగాహన కలిగించారు. అనంతరం డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజా రవాణా అధికారి,డిపో అధికారులు, ప్రయాణికులు,విద్యార్థులు డ్రైవరులను గులాబీ పూలతో సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా శాఖ కార్యాలయం అధికారులు, డిపో అసిస్టెంట్ మేనేజర్లు, ఏడీసీలు, డ్రైవర్లు ఆర్టీసీ సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు,ప్రయాణికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో అసమానతలపై ఐక్యంగా పోరాడాలి

- శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు
- కుల వివక్షపై పోరాటం అభినందనీయం
- కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి డైరీ ఆవిష్కరణ



**భీమవరం, జనవరి 24 (శ్రీచక్ర) :**

డా.బి.ఆర్.అంబేద్కర్ స్ఫూర్తితో సమాజంలో వివక్ష, అసమానతలపై ఐక్యంగా పోరాడాలని ఆంధ్ర ప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు పిలుపు నిచ్చారు.బుధవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్రస్థాయి డైరీని మోషన్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషన్ రాజు మాట్లాడుతూ సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. రాజ్యాంగ నిర్మాత సామాజిక విప్లవకారుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితమే అందుకు స్ఫూర్తి అని అన్నారు. దళితులు ఆర్థిక, రాజకీయ రంగాలతో పాటు సామాజికంగా కూడా సమానత్వం సాధించినప్పుడే అంబేద్కర్ ఇచ్చే ఘన నివాళులన్నారు. 77ఏళ్ల స్వాతంత్ర్య భారతంలో మనుషుల మధ్య అసమానతలు, కుల వివక్ష, అంటరానితనం అన్యాయమన్నారు. అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి రాసిన రాజ్యాంగ హక్కులను కాపాడుకోవాలని సూచించారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో దళితుల అభివృద్ధి కోసం కులవివక్ష అంతం కోసం చేసే పోరాటాలు అభినందనీయమని కొనియాడారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతి బాబు మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. 77ఏళ్ల స్వతంత్ర దేశంలో ఉన్న లౌకిక స్ఫూర్తిని మోడీ కాలరాసాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందని తెలిపారు. దళిత క్రైస్తవులను ఎస్సీలుగానే గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినా నేటికీ ఆమోదించకపోవడం మోడీ నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కింతాడ రమేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ యువజనోత్సవాలకు విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు






**భీమవరం, జనవరి 24 (శ్రీచక్ర) :**

నాసిక్‌లో జరిగిన జాతీయ యువజనోత్సవాలకు వీఐటీ నుంచి ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు డా.బి.వి.రాజు ఫౌండేషన్ మరియు విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ వారి విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డా.మంగం వేణు బుధవారం తెలిపారు. స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం జనవరి 12-16 తేదీల్లో భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు & క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ (ఎన్‌వైకేఎస్) మరియు జాతీయ సేవా పథకం (ఎన్ఎస్-ఎస్) సంయుక్తంగా జాతీయ యువజనోత్సవాలు నిర్వాహిస్తారని, ఈ ఏడాది వీటిని మహారాష్ట్ర ప్రభుత్వం సహకారంతో నాసిక్‌లో నిర్వహించారని, దీనిలో పాల్గొనుటకు ఆంధ్రప్రదేశ్ నుంచి జేఎన్‌టీయూకే ఆరుగురు విద్యార్థులను ఎంపిక చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ విధంగా ఎంపికైన ఆరుగురిలో ముగ్గురు విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన వారేనని గర్వంగా తెలియజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న శ్రేణిని కలిగి ఉన్న యువత కలయిక, జానపదంతో సహా పోటీ మరియు పోటీయేతర ఈవెంట్‌లు, పాటలు, జానపద నృత్యం, యూత్ సమ్మిట్, యువ కళాకారుల శిబిరం, యువ కృతి, దేశీయ క్రీడలు, యుద్ధ కళలు మరియు సాహస శిబిరం వంటి వివిధ అంశాలు యువజనోత్సవాలలో ఉంటాయని, దేశ వ్యాప్తంగా 7500 మంది యువ ప్రతినిధులు, కళాకారులు మరియు ప్రదర్శనకారులను ఆకర్షిస్తుందని, సాంస్కృతిక సుసంపన్నత మరియు సామాజిక ఐక్యత కోసం, వివిధ కార్యకలాపాల ద్వారా సినర్జీలు మరియు ఆలోచనల మార్పిడికి ఇది కేంద్ర బిందువుగా పనిచేస్తుందని, యువత భావవ్యక్తీకరణకు, సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించుటకు మరియు వారి ఆకాంక్షలను నేరవేర్చుటకు దేశవ్యాప్త వేదికను అందిస్తుంది అన్నారు. సాంస్కృతిక అంశాలను పెంపొందించడం మరియు సామాజిక సంబంధాలను బలోపేతం చేయడం, వైవిధ్యమైన అన్వేషణ వాతావరణాన్ని సృష్టించడం యువజనోత్సవాల ప్రాధాన్యత అని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఎన్ ఎస్ ఎస్ సమన్వయకర్త డా. గంగరాజు ని డైరెక్టర్ డా. దశిక సూర్యనారాయణ , ప్రిన్సిపాల్ డా.మంగం వేణు , వైస్ ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి , వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు అభినందించారు.

# రామచంద్రపురం టిడిపి టిక్కెట్ రేసులో తెరపైకి రేవుశ్రీను

- చంద్రబాబుని మర్యాద పూర్వకంగా కలయిక
- సానుకూలంగా స్పందించి నట్ల సమాచారం

**రామచంద్రపురం, జనవరి 24 (శ్రీచక్ర) :**



రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ టిక్కెట్ రేసులో ప్రముఖ వ్యాపార వేత్త ,కాపు సామాజిక నేత పప్పుల మసేను వెంకన్న(రేవుశ్రీను)తాజాగా తెరపైకి వచ్చారు.ఈమేరకు బుదవారం తెలుగుదేశం పార్టీ జాతీయ అద్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని మర్యాద పూర్వకంగా రేవుశ్రీను కలిసారు.దీంతో చంద్రబాబుకు ఆయన దుశ్శాలువాకప్పి బొకే అందజేసి అబినందనలు తెలియజేసారు. అనంతరం కొంతసేపు రామచంద్రపురం నియోజకవర్గ పరిస్థితిపై ముచ్చడించినట్లు సమాచారం. కాగా రామచంద్రపురం టీడీపీ టిక్కెట్ తనకు కేటాయించాలని కోరినట్లు దీనికి అధినేత చంద్రబాబు సానుకూలంగా స్పందించి నట్టు సమాచారం.ఇక్కడ ప్రస్తుతం రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రామచంద్రపురం నియోజకవర్గంలో టీడీపీ తరపున టిక్కెట్ కొసం ఇప్పటికే బారీఎత్తున ఇబ్బడిముబ్బడిగా ఇటీవల పార్టీ కండువా కప్పుకుని ఆసావాయులు ఎదురు చూస్తున్న తరుణంలో నియోజకవర్గానికి చెందిన కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన రేవుశ్రీను కాపు సామాజిక వర్గం నుండి స్థానిక నేత కావడంతో నియోజకవర్గ ప్రజలు సైతం మద్దత్తు లబిస్తుందని పలువురు రాజకీయ ప్రముఖులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.కాగా శ్రీను సుమారుగా 24 సంవత్సరాల పాటు టీడీపీలోనే ఉండి తనవంతు సేవలు అందించారు.దీంతో విషయం తెలిసిన ఆయన అభిమానులు, కార్యకర్తలు, ఆత్మీయులు, స్నేహితులు, పలువురు టీడీపీ అభ్యర్థిగా పోటి చేసే అవకాశం రావాలని ఆశిస్తున్నారు. కాగా త్వరలో బారీఎత్తున అభిమానులు తో టీడీపీ తీర్థం పుచ్చుకోనున్నారు .ఎదిఏమైనాఈవిషయంలో కొద్దిరోజుల వేసిచూడాల్సిందే.

# పోలింగ్ కేంద్రాల పాఠశాలలను పరిశీలించిన డీఈవో

**వీరవాసరం, జనవరి 24 (శ్రీచక్ర) :**



మండలంలోని తోలేరు శివారు పడమటి పాలెం, నడపనవారి పాలెంలలో నూతనంగా నిర్మిస్తున్న పాఠశాల భవనాలను జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ వెంకటరమణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డిఇఓ వెంకటరమణ మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల్లోని పోలింగ్ కేంద్రాలను మంగళవారం కలెక్టర్ తనిఖీ చేశారని ఈ పరిశీలనలో నడపన వారి పాలెం, పడమటిపాలెం పాఠశాలల నిర్మాణం అసంపూర్ణంగా నిలిచిపోవడంతో వాటిని మరలా పరిశీలించాలని తమను ఆదేశించారన్నారు. పాఠశాలలకు మంజూరైన నిధులు, నిర్మాణానికి విడుదలైన నిధులు తదితర వివరాలను సంబంధిత అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. పాఠశాలల నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే విధంగా నిధులు విడుదల చేసేందుకు పై అధికారులతో మాట్లాడతామని ఆయన తెలిపారు. గ్రామంలోని ఓటర్ల సంఖ్య, సమీప పోలింగ్ కేంద్రానికి గల దూరం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ వీరవల్లి దుర్గా భవాని, గ్రామ సర్పంచ్ వేంద్ర లీలా కృష్ణ, పి ఒ శ్యాంసుందర్, ఎంఈఓ లు రాజేష్, శ్రీమన్నారాయణ, పంచాయితీ రాజ్ డి ఈ స్వామి నాయుడు, పాఠశాల ఉపాధ్యాయులు శనివారపు శ్రీరామచంద్రమూర్తి , ఎం దుర్గారావు నక్కా సతీష్ బాబు , సిఆర్పీలు అందే చంద్రశేఖర్, కదలి ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పబలం ఉంటే అంతా విజయం తథ్యం: డాక్టర్ చప్పిడి





కరప, జనవరి 24 (శ్రీచక్ర) :

ఏపనికైనా సంకల్పభలం ఉంటే అంతా శుభమే జరుగుతుందని దీంతో విజయం తద్య మని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. మేరకు బుధవారం కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏ కొత్తపల్లి గ్రామం నందు శ్రీ భువనేశ్వరి సహిత విజయేశ్వర స్వామి వారి సన్నిధానం కదంబ వనవాసిని సంస్థాన వ్యవస్థాపకులు దివంగత అచ్చే అబ్బాయి 68వ జయంతి వేడుకలను అచ్చే అబ్బాయి కుమారులు, ఆలయ నిర్వాహకులు భూమానంద భారతి (గంగాధర్) ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం రాష్ట్ర ఆరోగ్య విభాగ కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అచ్చే అబ్బాయి దైవాంశ సంభూతులు అని ఆయన బ్రతికినంత కాలం ఆధ్యాత్మిక సేవలో గడిపి దైవ సంకల్పంతో కదంబ వనవాసిని సంస్థానం స్థాపించి శ్రీ విజయశ్వరీ సహిత భువనేశ్వర స్వామివార్లను ప్రతిష్టించడం జరిగిందని. ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆ పరమాత్ముని రూపంలో ఎల్లప్పుడూ మనకు తోడుగా ఉంటారని అన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు భూమానంద భారతి ఎటువంటి ఆర్థిక బలం లేకపోయినా దైవ సంకల్పంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బ్రహ్మ విద్యాశ్రమం మొదటి అంతస్తు పూర్తి అయినదని త్వరలోనే ఈ ఆశ్రమం ప్రారంభించి ఆధ్యాత్మిక ఉపన్యాసాలకు వినియోగించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆశ్రమం నందు లక్ష్మీ గణపతి హెూమం, రుద్ర హెూమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాధు ప్రసాద్ వరేణ్యం, సాదు గాయత్రి వరేణ్యం, పూజ్యశ్రీ యోగానంద భారతి, ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త పోలినాటి గోవిందరావు భక్తులకు ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

- టిడిపి కార్యాలయం లో నేతలంతా కలిసి
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు



సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 24 (శ్రీచక్ర) :

తెలుగు యువ నేత ,మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన సంబరాలను సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ అద్వర్యం లో ముందుగా పార్టీ కార్యాలయం వద్ద నారా లోకేష్ జన్మదిన కేకును తిరుపతి పార్లమెంట్ టిడిపి ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి చేతులు మీదుగా కట్ చేసి అందరికి పంచి పెట్టారు,ఈ కార్యక్రమం లో పట్టణ కార్యదర్శి ఏజి .కిషోర్,అలవల శ్రీనివాసులు, మునిరాజా,నూలేటి రమణయ్య , మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మేమంతా ఒకే వర్గం.. అది జగనన్నవర్గమన్నారు

- కిలివేటి సంజీవయ్య ఎమ్మెల్యే



సూళ్లూరుపేట, జనవరి 24 (శ్రీచక్ర) :

మీ అందరికీ అండగా... తోడుగా నేనుంటా... అంటూ వేడుకున్నాడు సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య.. తిరుపతి జిల్లా నాయుడుపేట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఈనెల 21న జరిగిన సామాజిక సాధికారక యాత్రను విజయవంతం చేసినందుకు గాను నియోజకవర్గ ప్రజలకు నాయకులకు. కృతజ్ఞతలు తెలియజేస్తూ మీడియా సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో ఆయన ఈ విధంగా స్పందించారు. సుళ్ళూరుపేట నియోజకవర్గంలో అనుకూల వర్గం.. వ్యతిరేక వర్గం అంటూ ఇన్ని వర్గాలు లేవని.. మేమంతా ఒకే వర్గమని.. అది.. జగనన్న వర్గం అని ఆయన అన్నారు. అందరం కలిసి పార్టీని గెలిపించుకుంటే.. నియోజకవర్గంలో కూడా మనకంటూ ఒక గుర్తింపు ఉంటుందని.. విలువ కూడా పెరుగుతుంది అన్నారు.. ఎల్లవేళలా మీకు స్వాగతం పలకడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉన్నానని.. బేషజాలను పక్కనపెట్టి అందరం కలిసి.. ఒక్కతాటిపై నడవాలని.. ఆయన తనును వ్యతిరేకిస్తున్న వారికి పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో ఆయన వెంట.ఏన్ డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి, వైఎస్ఆర్ సీపీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మహిళా నాయకులు ఈదా రత్నశ్రీ, వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా లేఅవుట్ ప్రారంభం

కోట, జనవరి 24 (శ్రీచక్ర) :



కోట మండలంలోని రామరాజు థియేటర్ ప్రక్కనే ఆహ్లాదకరమైన వాతావరణంలో నూతనంగా రామ్ రాజ్ లేఅవుట్ ను సీనియర్ వైసీపీ నాయకులు ప్రముఖ కాంట్రాక్టర్ దువ్వూరు రఘురామిరెడ్డి, పలగాటి.వంశీ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం 25వ తేదీ గురువారం 9 గంటలకు ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్న శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ నల్లపరెడ్డి.జగన్మోహన్ రెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు యరటపల్లి.మధుసూదన్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభం జరుగుతుందని రామ్ రాజ్ లేఅవుట్ అధినేతలు దువ్వూరు. రఘురామిరెడ్డి,పలగాటి. వంశీకృష్ణా రెడ్డిలు తెలిపారు. అంతేకాకుండా ఈ సందర్భంగా రామ్ రాజ్ లే అవుట్ అధినేతలు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో కోట పట్టణానికి దగ్గరగా ఉన్న రామ్ రాజ్ లేఔట్ లోని అనుకూలంగా ఉండే ప్లాట్లు ను సకాలంలో ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నేడు పేర్నాటి శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మేరిగ మురళితో సమీక్షా సమావేశం

కోట, జనవరి 24 (శ్రీచక్ర) :



కోట మండలం అల్లంపాడు గ్రామంలో 25 వ తేది గురువారం ఉదయం 11 గంటలకు వైసీపీ సీనియర్ నాయకులు పేర్నాటి. శ్యాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ మేరిగ. మురళితో ఆత్మీయ సమీక్షా సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు,పేర్నాటి. శ్యాంప్రసాద్ రెడ్డి అభిమానులు హాజరు కావాలని మాజీ జెడ్పిటిసి ఉప్పల.ప్రసాద్ గౌడ్ తెలిపారు.

## ఏం మహేందర్ ఎలా ఉన్నావ్..

- గూడూరు ఎలా ఉంది అంటూ సీఎం పలకరింపు
- సీఎం జగన్ మోహన్ రెడ్డిని ను కలిసిన
- జగనన్న సేవా సమితి అధ్యక్షులు వైకాపా సీనియర్ నేత ఊటుకూరు. మహేంద్ర రెడ్డి
- జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని రెడ్డి
- ఎలా ఉన్నారు. గూడూరు ఎలా ఉంది అంటూ పలకరింపు

గూడూరు, జనవరి 24 (శ్రీచక్ర) :



సీఎం జగన్ మోహన్ రెడ్డిని బుధవారం తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలోలి” సీఎం జగన్మోహన్ రెడ్డిని జగనన్న సేవా సమితి అధ్యక్షులు వైకాపా సీనియర్ నేత ఊటుకూరు మహేంద్ర రెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామిని రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వారితో ముచ్చటిస్తూ ఏం మహేంద్ర రెడ్డి, యామిని రెడ్డి ఎలా ఉన్నారు. గూడూరు ఎలా ఉందంటూ ఆయన అడిగి తెలుసుకున్నారు. బాగున్నాం సార్ గూడూరు బాగుంది సార్ అంటూ ఆయనకు తెలిపారు. ఈసారి ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని గూడూరు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈసారి కచ్చితంగా వైకాపా ఘనవిజయం సాధిస్తుందని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన తెలియజేశారు.

## అక్క చెల్లెమ్మలంటూ ఎన్నాళ్లు ఈ కల్లబొల్లి కబుర్లు

- వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డ
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

గూడూరు, జనవరి 24 (శ్రీచక్ర) :



నోరు తెరిస్తే అన్ని అబద్దాలే మాట్లాడుతూ అక్క చెల్లెమ్మలంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పే జగన్ రెడ్డి ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేశారని, జీతాలు పెంచమనివేడుకున్న అంగన్వాడీలపై కక్ష కట్టి ఉక్కు పాదం మోపిన జగన్ రెడ్డి ఆసరా కింద మహిళలను ఉద్దరిస్తామనడం సిగ్గుమాలిన చర్య కాదా? అనిమాజీ ఎమ్మెల్యే గూడూరు నియోజకవర్గ ఇంచార్జి పాశం సునీల్ కుమార్ వైకాపా ప్రభుత్వం పై మండిపడ్డారు. బుధవారం గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్ర వ్యాప్తంగా పొదుపు సంఘాలు పెట్టి డ్వాక్రా వ్యవస్థను ప్రతిష్ట చేస్తే దాన్ని కూకటి వేళ్ళతో పెకిలించి వేస్తున్న జగన్ రెడ్డి ఆసరా పేరుతో తానేదో పొదుపు సంఘాలను ఉద్ధరిస్తున్నట్లుగా మాట్లాడడం దెయ్యాల వేదాలు వల్లించ చందంగా ఉందని, 2019 ఎన్నికల్లో అందరికీ రుణాలు మాఫీ చేస్తానని చెప్పి మహిళలు ఓట్లు దండుకొని తరువాత 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్నవారికి మాత్రమే మాఫీ చేస్తున్నానని ప్రకటన చేసి మహిళలను మోసం చేశారని, అలాగే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మహిళలకు 0 వడ్డీ 5 లక్షల వరకు ఇవ్వడం జరిగిందని, పొదుపు సంఘం లో సభ్యులుగా ఉన్నవారు ప్రతి ఒక్కరికి పదివేల రూపాయలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు.చంద్రన్న పాలనలో డ్వాక్రా రుణమాఫీ, పసుపు కుంకుమ ద్వారా చంద్రన్న పాలనలో కోటిమంది మహిళలు ఒక్కొక్కరు సమానంగా రూ.20 వేలు లబ్దిపొందారు ఆయన అన్నారు. మహిళలు బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలలో కేవలం 3 లక్షలకు మాత్రమే వడ్డీ రాయితీ ఇస్తున్నారని, ఈ మూడు లక్షల కి కూడా 0 వడ్డీ కేంద్రమే భారిస్తుంది తప్ప, జగన్ రెడ్డి ఇచ్చేది ఏమీ లేదని, సభలలో డబ్బాలు కట్టుకోవడం తప్ప మహిళలను ఆర్థికంగా ఆదుకునేది ఏమీ లేదని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఎద్దేవా చేశారు. వృద్ధాప్యంలో ఆదుకుంటాయని డ్వాక్రా మహిళలు దాచుకున్న ? 2118 కోట్ల అభయహస్తం నిధులు దారి మళ్లించి వారిని నిండా ముంచారని ఇదేనా మహిళా సంక్షేమం జగన్ రెడ్డి అని పాశం సునీల్ కుమార్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీని పక్కాగా అమలు చేసిందని, జగన్ రెడ్డి డ్వాక్రా మహిళలకు రుణమాఫీ జగన్నాటకమేనని, ఉన్నతి పథకంతో ఎస్సీ ఎస్టీ మహిళలకు చంద్రబాబు 800 కోట్లు ఇస్తే జగన్ రెడ్డి ఆ పథకాన్ని రద్దు చేసి వారికి మొండి చెయ్యి చూపారని, మద్యం నిషేధమని మహిళా ఓట్లు వేయించుకొని పిచ్చి మద్యంతో మాంగల్యాలు తెంచడమే మహిలోద్ధరణ? డ్వాక్రా నిర్వీరం చేశారని, శ్రీనిధి, ఉన్నతి, రద్దు చేశారని, ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు గోను శివకుమార్, పల్లి కోటేశ్వరరావు, కస్తూరి గురవయ్య, నెలటూరు చిరంజీవి, కుంచం మల్లికార్జున్,మహా జనసేన అధ్యక్షుడు చేవూరు సురేంద్ర, వేముల సునీల్,గుండాల సందీప్, ఎల్లసిరి నాగార్జున,తూపిలి చందు అల్లం వెంకట సాయి, మహిళలు గుండాల భారతి ,దాసరి శైలజ,నేలటూరు సుప్రజ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న చెబుదాంకు 48 వినతులు

- ప్రత్యేక అధికారిగా డిఎల్డిఓ వెంకట శేషయ్య

**వరదయ్యపాలెం, జనవరి 24 (శ్రీచక్ర) :**

జగనన్నకు చెబుదాం కార్యక్రమంను వరదయ్యపాలెం మండలం అభివృద్ధి కార్యాలయం లోని సమావేశ మందిరంనందు నిర్వహించారు.సూళ్లూరుపేట డిఎల్డిఓ వెంకటశేషయ్య ప్రత్యేక అధికారిగా హాజరయ్యారు.స్థానిక ఎంపీడీఓ సుబ్రహ్మణ్యంరాజు,జడ్పీటీసీ కుందాం వెంకటేశ్వర్లు,వైసీపీ నాయకులు పలువురు పాల్గొన్నారు.వివిధ ప్రాంతాల నుండి ప్రజలు తమ వినతులను జగనన్నకు చెబుదాం ద్వారా నమోదు చేసుకున్నారు. నమోదుచేసుకున్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుండీ రసీదులు అందజేశారు.రెవిన్యూ23, ఆర్డిఓ 01,హౌసింగ్01, గ్రామీణ నీటి సరఫరా03, పౌర సరఫరా 01, విపత్తుల శాఖ04,విద్యుత్ 01, పంచాయతీ రాజ్ 06,డిఆర్డిఏ 05, సర్వే సెటిల్మెంట్ 02 గా నమోదు అయ్యాయి.గతంలో 1902 ద్వారా జగనన్న చెబుదాం ద్వారా సమస్యలు కొన్ని తెలిపిన కూడా ఇంతవరకు కొన్ని పరిష్కారం కాలేదని,దీనివల్ల ప్రయోజనం పెద్దగా ఉండదని కొందరు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో వరదయ్యపాలెం పంచాయతీ, గోవర్ధపురం నుండి సల్లా దేవ ప్రకాశం కులాధ్రువీకరణ లో దేవాంగ కు బదులుగా దూదేకుల అని సర్టిఫికెట్ ఇవ్వడం జరిగిందని దాన్ని సరిచేసి సరైన కుల ధ్రువీకరణ పత్రం అందజేయాలని కోరారు.ఇందిరానగర్ పంచాయతీ,పద్మావతి పురం నుండి విద్యుత్ స్థంభం ఏర్పాట్లు చేయాలని,వీది దీపాలు ఏర్పాట్లు చేయాలని,సీసీ రోడ్డు కావాలి అని జయంతి కోరారు.కాంబాకం పంచాయతీ అక్కింపాలెం గ్రామం వీధులు శుభ్రం చేయాలని,వీధి దీపాలు,ముళ్ల పొదలు తీయించాలని కృష్ణయ్య,హరి గోపాల్ కోరారు. వితంతువు అయిన తనకు ఇంటి స్థలం కేటాయింపు చేయాలని సావిత్రి కోరారు.వరదయ్యపాలెం నందు నూతనంగా డ్రైనేజీ ఏర్పాటు కొఅకు ఇనప సూర్య కుమార్ ఆధ్వర్యంలో సుమారుగా 70 మంది సంతకాలు ఏర్పాటు చేసిన అర్జీ,ఆధార్,ఫోన్,ఇంటి విద్యుత్ సర్వీస్ నెంబర్ లతో కూడిన వివరాలు అందించారు.వరదయ్యపాలెం జడ్పీ హైస్కూల్ ఆట స్థలం కేటాయింపు,విద్యార్థిని లకు మరుగుదొడ్లు నిర్మాణం,పెండింగ్ లో వున్న నిర్మాణం పూర్తి చేయాలని ఏఐవైఎఫ్ నాగార్జున, మురళీ తెలిపారు.కదూరు లో స్మశానం కు దారి, దానిపైన రోడ్డు, జగనన్న కాలనీ కి బోర్లు,త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరారు.నాగలక్ష్మి డ్వాక్రా గ్రూప్ లు నవనీతమ్మ ఋణమాఫీ నగదు బదిలీ,సుకుమారి కి సంఘమిత్రగా నియమించాలని,గతంలో పని చేసిన 30 నెలకు, ఇంచార్జి గా చేసిన 3 నెలలు కలిపి 33 నెలల జీతం ఇప్పించాలని సుకుమారి తరపున నిర్మలకుమారి కోరారు.వెలుగు సిబ్బంది స్ట్రైక్ లో ఉన్న కారణంగా పాల్గొనలేదు.మీచోంగ్ తుపాను వలన 4 గండిలు పడి సుమారు 100 ఎకరాల పంట నష్టం జరిగిందని, అందుకు గండి పూడ్చాలని,తద్వారా రైతులకు మేలు చేకూరుతుందని అయ్యాకట్టు ప్రసిడెంట్ పరంధామరెడ్డి వినతిపత్రం సమర్పించారు.సంతవేలూరు పెద్దచెరువు కట్ట బలహీన పడింది. కాబట్టి కట్టను,బలంగా ఏర్పాటు చేయాలని,విచారణ జరిపి కట్టను సరి చేయాలని టి లక్ష్మి నారాయణ రెడ్డి వినతిపత్రం సమర్పించారు.సంతవేలూరు గ్రామం లోని దళితులకు ఇంటిస్తలాలు ఇప్పించాలని,నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని, పక్కా ఇళ్ళు కట్టించి ఇవ్వాలి అని సర్పంచ్ నందయ్య,ఎంపీటీసీ పి మణి కోరారు.మారలమడుగు ఆయకట్టు,చెక్ డాం,లాకులు తుఫాను కి దెబ్బతింది.నీటి నిల్వ కోసం మరమ్మత్తులు చేపట్టాలి.ఆయకట్టు రైతులు కోరారు.పొజిషన్ సర్టిఫికెట్ లు కొఅకు,రైస్ కార్డు,పింఛను పొందూరు నుండీ,అపోలో భూ పరిహారం ఇప్పించుటకు రాచెర్ల వాసులు,రెడ్డి ప్రసాద్,డేవిడ్, కోరారు.రాచెర్ల నుండి భూ అక్రమణకు సంబదించిన విషయముపై చర్యలు చేపట్టాలి అని రూబెన్ కోరారు.వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ కె వెంకటయ్య(చిన్న)15 అంశాలపై వినతిపత్రం సమర్పించారు.కదూరు బ్రిడ్జ్ నుండి మండల ప్రభుత్వ కార్యాలయవరకు ప్రభుత్వ స్థలాల ఆక్రమణ,వరదయ్యపాలెం పంచాయతీ నందు మురికి కాలువల ఏర్పాటు,గోవర్ధనపురం నందు మారేడు కాలువకు,హై లెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేసి చెన్నై మార్గంను తీర్చి దిద్దుటకు,గోపాలరావు కాలనీ నందు ఇంటి నివాస స్థల పట్టాలు,ఉన్నత పాఠశాలకు గ్రౌండ్ కోసం పోలీస్ క్వార్టర్ స్థలం ను కేటాయించి,ఇందిరానగర్ నందు పోలీస్ క్వార్టర్స్ కొఅకు స్థలం కేటాయింపు,వరదయ్యపాలెం మండలం లోని ప్రభుత్వ, పోరంబోకు భూమిని గుర్తించి,పంచాయతీలకు అప్పగించాలి. అరుదురు,సిఎల్ ఎన్ పల్లి,కదూరు క్రాస్ వద్ద గల కాలువలు ఏరులపై వంతెన నిర్మాణం చేపట్టాలి.వందల ఎకరాలకు భూపరిహారం చెల్లించిన తర్వాతనే పరిశ్రమలకు కేటాయింపు చేయాలి.చెదులపాకంకు చెందిన అటవీ భూమిని రీసర్వే చేసి,భూ పంపిణీ కింద పేదలకు పంపిణీ చేయాలని కోరారు.ఇందిరానగర్ 307/2 లో భూ వివాదాలను పరిష్కరించాలి.ముత్తంగి తిప్ప నందు 1980 యస్టిలకు కేటాయించిన భూమికి, పురావాస్తు శాఖకు కాకుండా గిరిజనులకు కేటాయించాలి.వరదయ్యపాలెంలో భూపంపిణీ కార్యక్రమం చేపట్టాలి.మండలంలో ప్రతి స్మశానం సౌకర్యం కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి అని కే వెంకటయ్య కోరారు.ఇందిరానగర్ పంచాయతీలో జరిగిన ప్రత్యేక అధికారి విచారణలో వెలుగు చుసిన అంశాలపై,అవినీతికి పాల్పడ్డ వారిపై చర్యలు చేపట్టి, రికవరీ చేయాలని ఆడిపూడి ఆషా వినతిపత్రంలో పేర్కొన్నారు.వరదయ్యపాలెం లోని వేణుగోపాల స్వామి,గణపతి ఆలయంకు సంబదించిన తాళాలు రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు దగ్గర ఉందని,దాన్ని ఇప్పించాలని మన్నె శాంతమూర్తి వినతిపత్రంలో పేర్కొన్నారు.కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉందని,అందుకు సంబందించిన నకలు కాపీలు వినతిపత్రంకు జత పరచి,తమకు న్యాయం చేయాలని కోరారు.గతములో గౌసియా నగర్ లో చేపట్టిన ప్రభుత్వం అంగన్వాడీ భవనంకు, ఇందిరానగర్ పంచాయతీలో సీసీరోడ్డులకు తనకు రావాల్సిన నిధులు మంజూరు చేయాలని ఇందిరానగర్ సర్పంచ్ సల్లా వీరభద్రయ్య వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో డీటీ శాంతి,ఆర్ఐ వేణుగోపాల్,ఏ ఎస్ ఐ షణ్ముగం,అనిత,ఇంచార్జి ఈఓపిఆర్డి చిరంజీవి,పంచాయతీ కార్యదర్సులు,మహిళా పోలీస్లు మాలతి,జ్ఞాన ప్రసూనా,డిఏ యామిని,మునిరత్నం,వైసీపీ నాయకులు,అర్జీదారులు పాల్గొన్నారు.కంప్యూటర్ నందు ప్రతి అర్జీని నమోదు చేసి,రసీదు అందజేసిన డి ఏ యామిని, మునిరత్నం(డిఈఓ),సిబ్బంది సేవలను అర్జీదారులు ప్రసంశించారు.



# సీఆర్వో లేకుండా సిమెంట్ ఇచ్చిందానికి హౌసింగ్

- ఏఈ బాధ్యత వహించాలి : ఈఈ వెల్లడి
- సంగంలో విచారణకు వచ్చిన హౌసింగ్ఈఈ
- పక్కా గృహాలను తనిఖీ చేసిన డిఈఈఈ

**సంగం, జనవరి 24 (శ్రీచక్ర) :**



మండలంలో హౌసింగ్ ఏఈ ఆధ్వర్యంలో4200 సిమెంట్ బస్తాలకు సంబంధించి సి ఆర్ ఓ లు లేకుండా కాంట్రాక్టర్లకు సిమెంట్ బస్తాలు ఎలా ఇస్తారని, అలా ఇచ్చినందుకు స్థానిక మండల హౌసింగ్ ఏఈ బాధ్యత వహించి ప్రభుత్వానికి. లబ్ధిదారులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ఆయనదేనని జిల్లా హౌసింగ్ శాఖ. ఈ ఈ దయాకర్ తెలిపారు. సంగం హౌసింగ్ శాఖ కార్యాలయంలో సిమెంట్ పై రికార్డులు విచారణ చేసిన. హౌసింగ్ ఈఈ. ఎంతమంది అధికారులు వచ్చి విచారణ జరిపిన ఆడ 4200 సిమెంట్ బస్తాలు అలాగే. బట్టబయలు అవుతున్నాయి. ఇలా జరిగిన హౌసింగ్ ఏఈ పై ఎటువంటి చర్యలు తీసుకోకుండా జిల్లా అధికారులు సైతం అతన్ని కాపాడుతుంటే లబ్ధిదారులకు న్యాయం ఎలా జరుగుతుందని స్థానిక లబ్ధిదారులంతా ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. సంగం మండలంలోని పలు గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి మెటీరియల్ గోల్మాల్ అయిందని గత ఆరు నెలలుగా లబ్ధిదారులు జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడల్లా స్పందించిన అధికారులంతా ఆ శాఖ డీలను ఇప్పటికి నలుగురి చేత విచారణ జరిపించి ఎటువంటి న్యాయం చేయలేదని స్థానిక లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. హౌసింగ్ శాఖ ఈ ఈ వచ్చి కూడా అదే తంతు కొనసాగించడం ఎంతవరకు న్యాయమని లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. స్పందించిన హౌసింగ్ శాఖ డిఈతాళాలు స్వాధీనం చేసుకున్నారు.సమస్యలు పరిష్కరిస్తేనే ప్రభుత్వం సిమెంటు పక్కదారి పట్టకుండా ఉంటుందని స్థానిక లబ్ధిదారులు ఆరోపణలు చేస్తున్నారు. అధికార యంత్రాంగం హౌసింగ్ గూడెం వద్దకు వెళ్లడం జరిగింది వాటికి సంబంధించిన తాలాలను పగలగొట్టేయటం జరిగింది. గూడెంలో ఉన్న ప్రభుత్వ పరంగా వచ్చినటువంటి సిమెంట్ బస్తాలను లెక్కవేయగా 418 సిమెంట్ బస్తాలు మాత్రమే ఉన్నాయి. సిమెంట్ తో పాటు వచ్చిన కమ్మి కూడా యధా విధంగా ఉన్నదని అధికారులు నిర్ణయించారు. సిమెంటు లబ్ధిదారులకు ఇచ్చేందుకు నూతనంగా వర్కింగ్ స్పెక్టర్ ని ఏర్పాటు చేయడం జరిగింది. ఎవరైనా సి ఆర్ ఓ లు తీసుకొచ్చిన వెంటనే లబ్ధిదారుడు అతని ఆధార కార్డును నమోదు చేసి సిమెంట్ ఇవ్వాలని ఈ ఈ ఆదేశించారు. ప్రభుత్వపరంగా సంఘం మండలంలో మొదట విడత వెయ్యన్నీ 72 పక్కా గృహాలు మంజూరు అయినాయి. వీటికి సంబంధించి వచ్చిన సిమెంట్ 4200 బస్తాలు నల్ల బజారుకు తరలించారు. కేవలం హౌసింగ్ శాఖ ఏఈ మాత్రమే చెల్లించాలని అధికారులు ఆదేశిస్తున్నారు. రెవిన్యూ అధికారులచే. విజిలెన్స్ అధికారులచే విచారణ జరిపితే. హౌసింగ్ శాఖ లబ్ధిదారులకు న్యాయం జరుగుతుంది. జిల్లా హౌసింగ్ శాఖ అధికారి వచ్చి రికార్డులను పరిశీలించి హౌసింగ్ ఏఈ పై ఇటువంటి చర్యలు తీసుకోలేదంటే ఈ శాఖ పరంగా ఏ అధికారి వచ్చిన లబ్ధిదారులకు న్యాయం జరగలేదని స్థానికులు ఆవేదన చెబుతున్నారు. జిల్లా అధికారుల సైతం కుమ్మక్కవడంతోని ఏఈ పై చర్యలు తీసుకోలేదని స్థానిక లబ్ధిదారులంక ఆరోగ్య చేస్తున్నారు.

**సోమవారం గ్రీవెన్స్ ఎల్లో కలెక్టర్కు ఫిర్యాదు..**

తమకు హౌసింగ్ పరంగా ఎటువంటి న్యాయం జరగడం లేదని లబ్ధిదారులంతా గ్రీవెన్స్ డే లో సోమవారం జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని లబ్ధిదారులు తెలుపుతున్నారు. హౌసింగ్ శాఖ ఈఈ వచ్చి కూడా విచారణ అంతంత మాత్రమే చేశారని లబ్ధిదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తమకు న్యాయం చేయడం లేని హౌసింగ్ శాఖ అధికారులపై కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని లబ్ధిదారులు తెలుపుతున్నారు.

# ఉప్పల్ వేదికగా భారత్-ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు

**హైదరాబాద్,జనవరి24(శ్రీచక్ర) :**

గురువారం నుంచి ఉప్పల్ వేదికగా భారత్- ఇంగ్లండ్ మధ్య తొలి టెస్టు ప్రారంభంకానున్న విషయం తెలిసిందే. ఈ పోరుకు రాజీవ్‌గాంధీ స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. కాకి రెట్టలు, విరిగిపోయిన పాత కుర్చీలను మార్చడంతో పాటు కొత్తగా పై కప్పులను నిర్మించారు. చూడగానే ఇది మన ఉప్పల్ స్టేడియమేనా అని ఆశ్చర్యపోయేలా కలర్‌ఫుల్‌గా మార్చేశారు. ఈ క్రమంలో భద్రతా ఏర్పాట్ల గురించి రాచకొండ సీపీ సుధీర్ బాబు మీడియా సమావేశం నిర్వహించారు. గురువారం ఉదయం 6.30 నుంచి ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతిస్తామని తెలిపిన రాచకొండ సీపీ.. స్టేడియం చుట్టూ ఏర్పాటుచేసిన 360 సీసీ కెమెరాలతో భద్రతను పరీక్షిస్తున్నట్లు వెల్లడించారు. పోలీస్ అధికారులపై కూడా నిఘా ఉంచుతామని తెలిపారు. ప్రేక్షకులు స్టేడియం లోపల బయట మంచిగా నడుచుకోవాలని కోరారు. 'ఉదయం 6.30 నుండి ప్రేక్షకులను స్టేడియంలోకి అనుమతిస్తాం. స్టేడియం చుట్టూ 360 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. పోలీస్ అధికారులపై కూడా నిఘా ఉంచుతాం. పీక్ అవర్స్‌లో ప్రేక్షకులు ఎక్కువ సంఖ్యలో వస్తారు కాబట్టి.. స్టేడియం చుట్టూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి. 1500 మంది పోలీసులతో మ్యాచ్‌కి బందోబస్తు ఏర్పాటు చేశాం. ఆక్టోపస్ బలగాలు, 100 షీ టీమ్స్ విధుల్లో ఉంటాయి. ఎట్టి పరిస్థితులలోనూ స్టేడియంలోకి కెమెరాలు, ల్యాప్ టాప్స్, బ్యాగ్స్, సిగరేట్స్, హెల్మెట్స్, వాటర్ బాటిల్స్, పెన్స్, పవర్ బ్యాంక్స్, బయటి ఫుడ్ అనుమతించమని అనినారు.

# సీఎం జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ చక్రవర్తి



**గూడూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

సీఎం జగన్మోహన్ రెడ్డిని తిరుపతిలోని రేణిగుంట విమానాశ్రయంలో బుధవారం ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించి ఘన స్వాగతం పలికారు . ఆనంతరం ఆయన కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆయన ఎలా ఉన్నారు అని అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. గూడూరు నియోజకవర్గాన్ని భారీ మెజార్టీతో గెలిపించి గిఫ్ట్ గా అందజేస్తామని తెలియజేశారు.

# సీపీఎస్, జీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ పునర్ధించాలి

- అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న బహుజన టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యాయులు




**కోట, జనవరి 24 (శ్రీచక్ర) :**

రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సిపిఎస్,జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్దించాలని బి టి ఏ ఉపాధ్యాయ నాయకులు అన్నారు.ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యాయుల యొక్క దీర్ఘకాలికంగా పరిష్కారం కానీ ఉపాధ్యాయ సర్వేసు ఆర్థిక విద్యా సంబంధిత సమస్యలు జనవరి 21వ తేదీ లోపు పరిష్కరించాలని ప్రభుత్వానికి రాతపూర్వకంగా ప్రాతినిధ్యం చేసి ఉన్నామని గుర్తు చేశారు.కానీ ఇప్పటివరకు ఏ ఒక్క సమస్యను పరిష్కరించని కారణంగా ఆంధ్రప్రదేశ్ బహుజన టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదటి దశ నిరసనలో భాగంగా దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి విషయాలను పంపాలని కోరుతున్నామని బి టి ఏ తెలిపారు.అదేవిధంగా 11 వ పిఆర్సి,డి.ఏ అరియర్స్ 7382 కోట్లు వెంటనే చెల్లించాలని,గత సంవత్సరం ఏప్రిల్ నుండి పెండింగ్ లో ఉన్న 1000 కోట్లకి పైగా పిఎఫ్ లోన్లు, పార్ట్ ఫైనల్ పేమెంట్లు వెంటనే చెల్లించాలని అన్నారు.పిఆర్సీ తర్వాత ఇచ్చిన రెండు డిఏ అరియర్స్ ను,ప్రతినెలా ఒకటవ తేదీన జీతాలు చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిటిఏ నాయకులు ఉన్నారు.

# ఎమ్మెల్యే మేకపాటికి యువజన విభాగం ఘనస్వాగతం

- చేజర్లలో భారీ బైక్ ర్యాలీ

**చేజర్ల, జనవరి 24 (శ్రీచక్ర) :**



చేజర్ల మండల పర్యటనకు విచ్చేసిన ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డికి యువజన విభాగం ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. యువజన విభాగం ఆధ్వర్యంలో వందలాది బైకుల్లో పార్టీ జెండాలతో యువ నాయకులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి, జగన్ మోహన్ రెడ్డి, మేకపాటి విక్రమ్ రెడ్డికి జయహో నినాదాలు చేస్తూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. చేజర్లకు నాలుగు కిలోమీటర్ల దూరంలోని తిమ్మాయపాళెం వద్ద యువజన విభాగం బైక్ ర్యాలీని చూసి యువతను ప్రోత్సహించేందుకు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి స్వయంగా బైక్ నడిపి వారిన ఉత్సాహపరిచారు. తిమ్మాయపాళెం నుండి బయలుదేరిన బైక్ ర్యాలీ చేజర్ల మండల కార్యాలయం వరకు సాగింది. పార్టీకి యువతే వెన్నుముక అని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సారధ్యంలో యువజన విభాగంతో పార్టీ పటిష్టంగా ఉందని పేర్కొన్నారు. తనకు ఘన స్వాగతం పలికిన యువజన విభాగం నాయకులకు ఎమ్మెల్యే మేకపాటి ప్రత్యేక అభినందనలు తెలిపారు. 175 నియోజకవర్గాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధించాలని కోరుకుంటూ 175 బైక్ లతో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలసి 175 బైక్ లతో ర్యాలీ నిర్వహించినట్లు యువజన విభాగం నాయకులు తెలిపారు.

email: sreechakratelugu@gmail.com
శ్రీచక్ర
తిరుపతి/నెల్లూరు

# క్రీడాకారుల ప్రతిభకు ప్రోత్సహామే ఆడుదాం ఆంధ్రా

- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి
- క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతి అందచేస్తాం
- నియోజకవర్గస్థాయి క్రీడాపోటిలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి



**ఆత్మకూరు నియోజకవర్గం, జనవరి 24 (శ్రీచక్ర) :**

గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రాలాంటి క్రీడా సంబరాన్ని నిర్వహిస్తున్నారని, ఆత్మకూరు నియోజకవర్గంలోని అన్ని మంఢలాల నుంచి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి నియోజకవర్గ స్థాయికి వచ్చిన క్రీడాకారులందరికి అభినందనలు తెలుపుతున్నామని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గస్థాయి పోటిలను జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, ఆత్మకూరు ఆర్డీఓ మధులతలతో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల వద్ద గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే మేకపాటి క్రీడాజ్యోతిని వెలిగించి పోటిలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకే పరిమితమైన క్రీడా పోటిలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ఇప్పటి వరకు దేశంలో మరెవ్వరూ చేయలేని విధంగా ఇలాంటి క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేశారని, అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి నియోజకవర్గస్థాయికి వచ్చేలా చూశారని, ఈ క్రీడాకారులే జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాపోటిల్లో పాల్గొనేలా వారికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని 93 సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు తమలోని ప్రతిభను ప్రదర్శించి మండలస్థాయికి, అనంతరం నియోజకవర్గస్థాయికి ఎదిగారని, సంగం మండలం దువ్వూరులో కబడ్డీ మంచి క్రీడాకారులు ఉన్నారని తెలిసిందని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా సంబరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. క్రీడాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న ఇలాంటి ప్రోత్సాహాన్ని చూసి ఈ ప్రాంత క్రీడాకారులకను ప్రోత్సహించేలా రూ. 10లక్షలు అందచేసేలా కృషి చేస్తామని అన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు.

# హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు



**ఉదయగిరి/వింజమూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

అరుణాచల్ ప్రదేశ్ రాజ్యసభ సభ్యులు అయినటువంటి నభ్యం రేబియా పాతూరు లో ప్రసన్న రెడ్డి నగర్ నందు ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని సందర్శించడం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతావన్నీ ఏర్పాటు చేశారు. ఆలయ కట్టడాన్ని ప్రాముఖ్యతను ఆలయ కమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఆలయాన్ని చాలా అద్భుతంగా నిర్మించారు అని కమిటీ వారిని ప్రశంసించారు. తదుపరి ఆలయం కమిటీ వారు అతిధులను శాలువాతో పూలమాలతో సత్కరించారు. పై కార్యక్రమంలో కమిటీ సభ్యులు వసంతరావు కృష్ణ మాల కొండారెడ్డి శ్రీను ప్రసాద్ స్వామి రామిరెడ్డి రమేష్ ఉదయగిరి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు గుణ్ణం ప్రసాద్ రెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి లెక్కమలేని రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


## నూతన ఎస్ఐగా కె. తిరుపతయ్య బాధ్యతల స్వీకరణ

**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 24 (శ్రీచక్ర) :**



వరికుంటపాడు పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా కె తిరుపతయ్య బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఆయన కందుకూరు రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీ పై వరికుంటపాడు పోలీసుస్టేషన్ సబ్ఇన్సపెక్టర్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ తిరుపతయ్య మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐ కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కె సుమన్ విఆర్ నకు బదిలీ పై వెళ్ళారు.

# జగన్నన చెప్పాడంటే చేస్తాడంతే..







- ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
- నియోజకవర్గానికి రూ.115 కోట్ల వైఎస్సార్ ఆసరా నగదు
- అభివృద్ధి కోసమే సంక్షేమ పథకాలు
- చేజర్ల వైఎస్సార్ నాల్గవ విడత పంపిణీలో ఎమ్మెల్యే మేకపాటి.

**చేజర్ల, జనవరి 24 (శ్రీచక్ర) :**

జగనన్న ఒక మాట ప్రజలకు చేస్తానని చెబితే అది ఎంత కష్టమైనా, ఎంత భారమైనా తప్పకుండా నెరవేరుస్తారని, 2019 వరకు అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరాను ప్రతి సంవత్సరం అందచేస్తూ ఈ సంవత్సరం వరుసగా నాల్గవ విడత అందచేసి మాట నిలబెట్టుకున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చేజర్లలో వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత సంక్షేమ ప్రధాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళలతో కలసి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో కోవిడ్ తో రెండేళ్లు రాష్ట్రానికి ఎటువంటి ఆదాయం లేకపోయిన ముఖ్యమంత్రి జగనన్న పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని, వైఎస్సార్ ఆసరా కింద రాష్ట్ర వ్యాప్తంగా రూ. 25వేల కోట్లను అందించారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని అక్కచెల్లెమ్మల కోసం రూ. 115 కోట్లను అందచేసి వారిని ఆర్థికాభివృద్ధి దిశగా ప్రోత్సహించారని పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్న ముఖ్యమంత్రి చేస్తున్న సంక్షేమ పథకాలకు ప్రతిపక్ష పార్టీలు ఎన్నో వ్యంగ్య అర్థాలు తీసి హేళన చేశాయని, నాలుగు సంవత్సరాల పాటు ఇలాగే మాట్లాడుతూ ఇష్టారీతిన వ్యవహరించారని అన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తే మన రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందంటూ ప్రచారాలు సాగించారని, అయితే ఇప్పుడు అలాంటి సంక్షేమ పథకాలు మరింతగా తాము అమలు చేస్తామంటూ మెనిఫెస్టోల్లో చెబుతున్నారని, ఇలాంటి వారి మాటలు మీరు విశ్వసిస్తారా అని ప్రశ్నించారు. మేము అమలు చేస్తే శ్రీలంక అవుతుందన్న మీరు ఎలా చేస్తారని ప్రశ్నిస్తే సంపద సృష్టించడం తెలుసునన్నట్లు మాట్లాడుతున్నారని అన్నారు. గతంలో అమరావతి పేరుతో, మరెన్నో కార్యక్రమాలతో వారి అభివృద్ధినే చూసుకుని ప్రజలసంక్షేమాన్ని మరవడంతోనే ప్రజలంతా ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించుకున్నారని, మళ్లీ ప్రజలందరి ఆశీస్సులతో 175కు 175 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని పేర్కొన్నారు.


# హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు





**ఉదయగిరి/వింజమూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

అరుణాచల్ ప్రదేశ్ రాజ్యసభ సభ్యులు అయినటువంటి నభ్యం రేబియా పాతూరు లో ప్రసన్న రెడ్డి నగర్ నందు ఉన్న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని సందర్శించడం జరిగింది. ముందుగా ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతావన్నీ ఏర్పాటు చేశారు. ఆలయ కట్టడాన్ని ప్రాముఖ్యతను ఆలయ కమిటీ వారిని అడిగి తెలుసుకున్నారు. ఆలయాన్ని చాలా అద్భుతంగా నిర్మించారు అని కమిటీ వారిని ప్రశంసించారు. తదుపరి ఆలయం కమిటీ వారు అతిధులను శాలువాతో పూలమాలతో సత్కరించారు. పై కార్యక్రమంలో కమిటీ సభ్యులు వసంతరావు కృష్ణ మాల కొండారెడ్డి శ్రీను ప్రసాద్ స్వామి రామిరెడ్డి రమేష్ ఉదయగిరి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు గుణ్ణం ప్రసాద్ రెడ్డి అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి లెక్కమలేని రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.


# ఇన్‌చార్జ్ తహసీల్దార్ సస్పెండ్

**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 24 (శ్రీచక్ర) :**



వరికుంటపాడు మండల ఇంచార్జ్ తాసిల్దార్ నేలపాటి మల్లికార్జున రావు ను సస్పెండ్ చేస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఇన్చార్జి తాసిల్దార్ మల్లికార్జున్ చట్టబద్ధమైన విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదని, పరిపాలనకు అసౌకర్యం కల్పిస్తున్నారని క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరిగింది. ప్రస్తుతం కొండాపురం తహసిల్దార్ ను వరికుంటపాడు ఇన్చార్జ్‌గా నియమించారు.

# వికసిత భారత్ సంకల్ప యాత్ర

- పాల్గొన్న అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ రాజ్యసభ సభ్యులు... నాభం రేబియా



**వింజమూరు, జనవరి 24 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గం లోని వింజమూరు మండలంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలను ప్రతి గ్రామములో ప్రజలకు వివరించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అరుణాచల్ ప్రదేశ్ బీజేపీ రాజ్యసభ సభ్యులు నాభం రేబియా తెలిపారు. రేషన్ బియ్యం పూర్తిగా రాష్ట్రంలోని ప్రజలకు అందించేది కేంద్ర ప్రభుత్వమేనని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని ఆయన తెలిపారు. అనంతరం ఉదయగిరి నియోజకవర్గ ఇంచార్జ్ కదిరి వెంకట రంగారావు నివాసం లో అయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ బియ్యం తామే ఇస్తున్నామంటూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని అయన ఆరోపించారు .ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వం లో వస్తున్న ఎన్నో పథకాలకు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పేరు పెట్టుకుని ప్రజలను తప్పుదోవపట్టిస్తున్నారని అయన తెలిపారు.ప్రధాని మోదీ మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని అయన అన్నారు.అదే విధంగా ఆర్టికల్ 370 సాధ్యం కాదని ప్రతిపక్షాలు విమర్శించాయి.కానీ జమ్మూ కాశ్మీర్ లో ఆర్టికల్ 370 అమలులో ఉందని అయన తెలిపారు .గతం లో ఎంతో మంది ప్రధానులు వచ్చినప్పటికి అయోధ్య రామ మందిర నిర్మాణం ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యం లోనే సాధ్యమైనదని అయన అన్నారు .ప్రజలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వడం జరిగిందని అయన తెలిపారు . రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని పై వున్నా అసూయతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయడం లేదని అయన ఆరోపించారు .దేశ దేశాలు తిరుగుతున్నప్పుడు మాది భారతదేశం అని చెప్తే అక్కడి వారు గౌరవం తో నమస్కరిస్తున్నారని ఇది ప్రధాని మోదీ వలనే సాధ్యమైనదని అయన తెలియజేసారు .ఇండియా బలపడుతుందని ప్రపంచ దేశాలలో మరో మూడు సంవత్సరాలలో ఆర్థికంగా 3వ దేశంగా ఇండియా ఆవిర్భావం కాబోతుందని అయన తెలిపారు. ప్రతి దేశం భారతదేశం వైపు చూస్తుందని అయన అన్నారు.ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ఇండియా అని అయన అన్నారు. ఈ కార్యక్రమములో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భరత్ కుమార్ ,బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి ,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుజ్జిరెడ్డి ఎంపీటీసీ కుట్టిపోయిన మాధవ్, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల మురళీధర్ నాయుడు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మి కలిగిరి మండల అధ్యక్షులు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి బుట్టా విజయ్ దేగ మధు గుణ్ణం ప్రసాద్ రెడ్డి చల్లా హనుమాన్ రెడ్డి ముదుమల రమేష్ రెడ్డి అన్నపురెడ్డి మురళి రెడ్డి మేకపాటి మాలాద్రి నాయుడు మాలేపాటి మల్లికార్జున్ నాయుడు మద్దూరి నాగేశ్వరరావు శివారెడ్డి మెంటా రమేష్ ఆవుల రోశయ్య వెంకటస్వామి నాయుడు రమణయ్య హరి గోపాల్ రెడ్డి సుబ్బారెడ్డి నారాయణ మన్నేటి వెంకటరెడ్డి మాలకొండయ్య నాయుడు నందవరం ప్రభాకర్ సి వి సి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను మభ్యపెట్టి మోసం చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్



**ఉదయగిరి, జనవరి 24 (శ్రీచక్ర) :**

ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చంచల బాబు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరా పథకాన్ని నీరు కాచి ఆసరా పథకాన్ని తోకోరా పథకంగా మార్చారని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో కోటి మంది మహిళలకు ఒక్కొక్కరు 20 వేల రూపాయలు లబ్ధి పొందారని కానీ ప్రస్తుతం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కోటి 14 లక్షల డ్వాక్రా మహిళలు ఉంటే 79 లక్షలకు కుదించి కేవలం15000 రూపాయలు మాత్రమే వేస్తున్నారని అన్నారు. ఈ రకంగా రాష్ట్రంలో సుమారు 35 లక్షల మంది మహిళలకు మొండి చేయి చూపారని దుయ్యబట్టారు. అంతేకాకుండా రాష్ట్రంలో మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రాష్ట్ర ప్రభుత్వం ఖజానా నింపుకుంటూ రాష్ట్రంలో నాసిరకం మద్యం అమ్ముతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ కుటుంబాలను రోడ్డుకి ఏడుస్తున్నారని అన్నారు. అంతేకాకుండా నాసిరకం మద్యం తాగటం వలన ఎందరో భార్యాబిడ్డలు అనాథలుగా మిగిలిపోయిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని అందువలన రాష్ట్రంలోని మహిళలు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిజస్వరూపం తెలుసుకొని ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. అలాగే చంద్రబాబు నాయుడు ఐదు లక్షల వరకు 0 వడ్డీకి రుణాలు వంజూరు చేస్తే ప్రస్తుతం అది మూడు లక్షలకు తగ్గించి మళ్లీ మహిళలను మోసం చేశారని తెలిపారు. ఇలా అనేక విధాలుగా కేవలం బటన్ నొక్కి నాము మాత్రము డబ్బులు జమ చేస్తూ నిత్యవసర సరుకులు ఆకాశాన్ని అంటే విధంగా చేసి బ్లాక్ మార్కెట్లో వైసీపీ నాయకులు దోచుకుంటున్నారని అలాగే ఇంటి పన్ను, చెత్త పన్ను, కొళాయి పన్ను, కరెంటు చార్జీలు, కరెంటు అదనపు చార్జీలు, బస్సు చార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ ధరలు అన్ని పెంచేసి రాష్ట్రంలోని మహిళలను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పాలని తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని మహిళలందరూ ఏకమై మళ్ళీ రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మహిళలు అందరికీ సూపర్ సిక్స్ బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ పథకాలతో ఎంతో మేలు జరుగుతుందని అందువలన ప్రతి ఒక్కరు జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు వేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని మళ్లీ తిరిగి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుని చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అప్పుడే రాష్ట్రంలో సంక్షేమం మరియు అభివృద్ధి జరిగి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకు రాజీనామా

- ఆమోదించే ముందు సంప్రదించలేదు
- ఇప్పటికీ విశాఖ కోసం కట్టుబడి ఉన్నా
- సిఎం జగన్ విశాఖ ఉక్కు కోసం నిలబడగలరా
- టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు విమర్శలు

**విశాఖపట్నం,జనవరి24(శ్రీచక్ర) :**

టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాను స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చకు దారి తీసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిరసిస్తూ 2021, ఫిబ్రవరి 6న ఎమ్మెల్యే పదవికి గంటా రాజీనామా చేయగా ఎట్టకేలకు స్పీకర్ కార్యాలయం నుంచి మంగళవారం ఆమోదం లభించింది. ఈ విషయంపై గంటా శ్రీనివాసరావు స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అడగకుండానే.. కుట్ర కోణంతో రాజీనామాను ఆమోదించారని ఫైర్ అయ్యారు. పవిత్రమైన ఆశయం కోసం 2021 ఫిబ్రవరి 12న ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశానన్నారు. స్వయంగా స్పీకర్‌ను కలసి రాజీనామా లేఖను సమర్పించానని.. వ్యక్తిగతంగా కలిసి మాట్లాడినట్లు తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసినట్లు చెప్పారు. రాజీనామా తరువాత స్పీకర్‌ను ఎన్నిసార్లు కలిసినా రాజీనామాను ఆమోదించ లేదన్నారు. రాజీనామా లేఖను కోల్డ్ స్టోరేజ్‌లో ఉంచారని... ఇప్పుడు కుట్ర కోణంతో ఆమోదించారని మండిపడ్డారు. తనను అడగకుండా రాజీనామాను ఆమోదించారన్నారు. తాము చేసిన పోరాటానికి అప్పటి ఉత్తరాంధ్ర వైసీపీ ఇంచార్జి విజయసాయిరెడ్డి, వైసీపీ నాయకులు మద్దతు తెలిపి పోరాటం చేసి ఉంటే కేంద్రం స్టీల్ ప్లాంట్‌పై ఆలోచన చేసేదేమో అని చెప్పుకొచ్చారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంపై సీఎం జగన్ కన్నెత్తి చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం జగన్ విశాఖ పర్యటనకు అనేక సార్లు వచ్చినప్పటికీ దీక్షా శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావం తెలపలేదన్నారు. సీఎం జగన్ కేంద్రం వద్ద మెడలు వంచుతు న్నారని... మోదీకి మసాజ్ చేస్తున్నారని విరుచుకుపడ్డారు. తన కేసుల కోసం కేంద్రం వద్ద రాష్ట్ర ప్రయోజనాలు తాకట్టు పెట్టారని ఆరోపించారు. రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో తన రాజీనామాను నిబంధనలకు విరుద్ధంగా ఆమోదించారన్నారు. తాను చేసిన రాజీనామాకు కట్టుబడి ఉన్నట్లు తెలిపారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఎమ్మెల్యే పదవులు కాదు స్టీల్ ప్లాంట్ కోసం ఏ త్యాగాలకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణ విషయంలో సీఎం జగన్‌కు కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము ఉందా అని సవాల్ విసిరారు. పార్లమెంట్ సమావేశాలలో స్టీల్ ఎ÷–లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శించగలరా? అని నిలదీశారు. వైసీపీ పార్టీని అనేక మంది వీడుతున్నారని... త్వరలో జరుగుతున్న ఎన్నికలలో ప్రజలు వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. రాజీనామాను స్పీకర్ ఆమోదించడంపై న్యాయపోరాటం చేస్తామన్నారు. రాజీనామాను ఆమోదించి జగన్ రాజకీయంగా పాతాళానికి పడిపోయారన్నారు. ఉద్యోగులు, నిర్వాసితులతో మాట్లాడి స్టీల్ ప్లాంట్ పోరాటం, భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తామని గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.

# బాబుకు బెయిల్‌పై సుప్రీంలో ప్రభుత్వం సవాల్

**న్యూఢిల్లీ,జనవరి24(శ్రీచక్ర) :**

ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు బెయిల్‌ను సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఐఆర్ఆర్ కేసులో ఈ నెల 10న చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును ఏపీ ప్రభుత్వం సుప్రీంలో సవాలు చేసింది. చంద్రబాబు బయట ఉంటే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ నెల 29న ఈ కేసు విచారణకు వచ్చే అవకాశం ఉంది. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ కేసులో అక్రమాలు జరిగాయని ఏపీలోని జగన్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. ఈ మేరకు గత ప్రభుత్వ హయాంలో స్కాం జరిగిందని సీఐడీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో చంద్రబాబు పేరును కూడా చేర్చింది. అయితే అమరావతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు వేయాలని నిర్ణయించారే తప్ప రోడ్డు వేయలేదని, భూసేకరణ జరగలేదని, పైసా నిధులు కూడా ఇవ్వలేదని, అలాంటప్పుడు అధికార దుర్వినియోగం, అవినీతి ఎలా జరుగుతుందని టీడీపీ ప్రశ్నిస్తోంది. రోడ్డు నిర్మాణం జరిగితే దాని వల్ల ఎవరైనా లబ్ధి పొందారేమోనని అనుకోవచ్చని, ఏదీ జరగకున్నా ఎవరికో లబ్ధి జరిగిందని ఊహించి కేసులు పెడతారా? అని టీడీపీ ప్రశ్నిస్తోంది.

# కోడికత్తి కేసులో అమయాక శ్రీను బలి

- ఐదేళ్లుగా జైల్లో మగ్గుతున్నా పట్టించుకోని జగన్
- రౌలండ్ టేబుల్ సమావేశంలో విపక్ష నేతల విమర్శలు

**విజయవాడ,జనవరి24(శ్రీచక్ర) :**

ఎన్నికలలో గెలుపు కోసం జగన్ ఆడిన డ్రామాయే కోడి కత్తి దాడి అని టీడీపీ నేత వర్ల రామయ్య పేర్కొన్నారు. కోడికత్తి కేసులో శ్రీనుకు జరిగిన అన్యాయంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రామకృష్ణ, టీడీపీ నేత వర్ల రామయ్య, ఫారూక్ షుబ్లీ, బాలకోటయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వర్ల రామయ్య మాట్లాడుతూ.. అమాయకుడైన శ్రీనును అన్యాయంగా బలి చేశారన్నారు. ఐదేళ్లుగా కోర్టుకు వచ్చి సాక్ష్యం చెప్పే సమయం జగన్‌కు లేదా అని వర్ల రామయ్య ప్రశ్నించారు. దర్యాప్తు సంస్థలు ఎందుకు జగన్‌పై ఒత్తిడి తేవడం లేదని నిలదీశారు. దళిత బిడ్డ జీవితాన్ని జగనే నాశనం చేశాడన్నారు.నా ఎస్సీ, ఎస్టీ అంటూ మొసలి కన్నీరు కారుస్తున్నారు. జగన్ కోర్టుకు వచ్చి సాక్ష్యం చెబితే.. తన తప్పు తెలిసిపోతుందనే భయం. అమాయకుడైన యువకుడి జీవితాన్ని నాశనం చేసిన జగన్‌కు దళిత వర్గాలు బుద్ధి చెప్పాలి. జునుపల్లి శ్రీను పొడవలేదు.. గుచ్చాడంటే.. అతని ఆలోచన అర్థం చేసుకోవాలి. జగన్ విదేశాలకు వెళ్లే సమయం ఉంది. కోర్టుకు వచ్చి తీరిక లేదంటే ఏమనుకోవాలి? రాష్ట్ర గవర్నర్‌ను కూడా కలిసి జరిగిన విషయాలు వివరించాలి. శ్రీనుకు న్యాయం జరిగే విషయంలో ఎటువంటి పోరాటాలు చేసినా టీడీపీ మద్దతుగా ఉంటుందని వర్ల రామయ్య పేర్కొన్నారు. కోడికత్తి కేసులో జునుపల్లి శ్రీనుకు అన్యాయం జరిగిందని అందరూ అంటున్నా జగన్ పెదవి విప్పడం లేదని సిపిఐ నేత రామకృష్ణ అన్నారు. ఆ సింపతీని అడ్డం పెట్టుకుని అధికారంలోకి వచ్చిన జగన్ మాత్రం స్పందించడం లేదు. శ్రీను ఎటువంటి తప్పు చేసినా కోర్టు ద్వారా శిక్షించవచ్చు. కానీ విచారణ చేయకుండా, బెయిల్ రానీయకుండా ఐదేళ్లుగా జైల్లో ఉంచారు. సాక్ష్యం చెప్పడానికి జగన్ కోర్టుకు ఎందుకు రావడం లేదు? జైలులో శ్రీను నిరాహారదీక్ష చేస్తున్నారంటే .. ఒత్తిడి పెంచుతారా? అని కొంతమంది న్యాయవాదులు అంటున్నారు. ఒక ముద్దాయి విచారణ సాగకుండా ఐదేళ్లు జైలులో ఉండటం ఎంతవరకూ న్యాయమో ఆ న్యాయవాదులు చెప్పాలి. అధికారంలో ఉన్న వ్యక్తి సాక్ష్యం చెప్పడానికి రాకూడదని ఉందా అని ప్రశ్నించారు. 12 కేసుల్లో జగన్ ముద్దాయిగా ఉన్నాడు.. ఆ కేసుల్లో కోర్టుకు కూడా రావడం లేదు. వేల కోట్లు డబ్బులు, అధికారం ఉంటే.. న్యాయ సూత్రాలు వర్తించవా? ఒక దళితుడు, పేదవాడు శ్రీను మాత్రం జైల్లో మగ్గిపోతున్నాడు. ఆ పేదవాడికి ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటో మేధావులు చెప్పాలి. వివేకానంద్ రెడ్డి హత్య కేసులో దోషులు ఎవరో.. అక్కడి పిల్లలను అడిగినా చెబుతారు. కానీ సీబీఐ వాళ్లు మాత్రం ఇంతవరకూ దోషులను పట్టికోలేక పోయారు. ప్రధాని మోదీ, జగన్‌లు కుమ్మక్కై ఈ కేసుల విషయంలో లాలూచీ పడి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇది న్యాయవ్యవస్థకే సిగ్గుచేటు. ప్రజలు అసలు నమ్మాలా.. లేదా? అనే దానిపైనా చర్చ జరగాలని సీపీఐ రామకృష్ణ అన్నారు.

# అధిక రసాయనిక ఎరువుల వాడకంతోనే చీడపీడల సమస్యలు

- వ్యవసాయ అధికారి వి రవికుమార్





**ఉదయగిరి/వరికుంటపాడు, జనవరి 24 (శ్రీచక్ర) :**

వరికుంటపాడు మండలంలో పలు గ్రామాల్లో క్షేత్ర సందర్శనలో భాగంగా రైతులు సాగు చేయుచున్న పలు పంటలను బుధవారం నాడు మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ సందర్శించి రైతులకు సూచనలు సలహాలను అందించారు. ఈ సందర్భంగా జి కొండారెడ్డిపల్లి లో సాగు చేయుచున్న వరి రైతులతో మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంలో భాగంగా పశువుల ఎరువు,పచ్చిరొట్ట ఎరువు మరియు అజోల్ల వంటి జీవన ఎరువులను వాడుతూ రసాయనకి ఎరువుల వాడుకను కొంత మేర తగ్గించి సమగ్ర పోషక యాజమాన్యం పాటించినట్లయితే చీడ పీడల సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చు అని తెలిపారు. సిఫారసు చేసిన మోతాదు భాస్వరం ఎరువును దమ్ములోనే వేయాలి. అలాగే పొటాష్ ఎరువును సగభాగం ఆఖరి దమ్ములో, సగభాగం అంకురం ఏర్పడే దశలో వేయాలి. నత్రజని ని మూడు సమభాగాలుగా చేసి నాటుకు ముందు దమ్ము లోను, దుబ్బు చేసే దశలోనూ, అంకురం దశలోను వేయాలి. అలాగే ఆఖరి దమ్ములో ఎకరాకు 20 కిలోల జింకు సల్ఫేట్ వేయాలి అని తెలిపారు. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు నోవల్యూరాన్ 300 మిల్లీమీటర్లు ఒక ఎకరాకు లేదా యమమెక్టిన్ బెంజోయేట్ 90 గ్రాములు ఒక ఎకరాకు లేదా కోరాజన్ 60 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు నీటిలో కలుపుకొని మొక్కజొన్న సుడులలో పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అలాగే వరికుంటపాడు, విరువూరు గ్రామాలలో పూత దశలో ఉన్న శనగ పంటను పరిశీలించి శనగపచ్చ పురుగు మరియు రబ్బరు పురుగు నివారణకు ఫ్లూబెండమైడ్ 40 మిల్లి లీటర్లు లేదా ఇండక్సాకార్బ్ 200 మిల్లీలీటర్లులేదా కోరాజన్ 60 మిల్లీలీటర్లు ఒక ఎకరాకు పిచికారి చేసుకోవాలి అని తెలిపారు. అలాగే ఎకరాకు 500 మిల్లీలీటర్ల నానో డిఏపి లేదా ఒక కేజీ 13-0-45 ఎరువులను నీటితో కలిపి పంటపై పిచికారి చేసుకున్నట్లయితే శనగ పంటలో అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఈ-పంట నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని రైతులకు మరియు రైతు భరోసా కేంద్ర సిబ్బందికి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విఏఏ చంద్రశేఖర్, శారద, హరినాథ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# అధికారంలోకి రాలేమనే ప్రత్యేక హోదా నినాదం

**బిజెపి అధికార ప్రతినిధి లంకా దినకర్ వ్యాఖ్య**

**అమరావతి,జనవరి24(శ్రీచక్ర) :**

ఏపీ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులు, నాయకులు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నారని ఏపీ బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ అన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. విభజన సమయంలో జగన్మోహన్ రెడ్డి పార్లమెంట్‌లో ఉన్నారని.. ఏ విధంగా నక్కినక్కి దాక్కొని ప్లకార్డు పట్టుకున్నారని ప్రశ్నించారు. ఆరోజే అన్న విశ్వసనీయతను షర్మిల ప్రశ్నిస్తే బాగుండేదన్నారు. అధికారంలోకి ఎలాగో రాలేమని కాంగ్రెస్ మొదటి సంతకం ప్రత్యేక హోదా అంటున్నారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ అయినప్పుడు షర్మిల రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారని గుర్తుచేశారు. రాజశేఖర్ రెడ్డి చనిపోతే ఆయన మరణానికి సంబంధించి కాంగ్రెస్‌పై షర్మిల అనుమానం వ్యక్తం చేశారని అన్నారు. అన్న వదిలిన బాణం ఎవరికి మేలు చేద్దామని మాట్లాడుతున్నారని ప్రశ్నించారు. వైసీపీ పిల్ల కాంగ్రెస్ అని వ్యాఖ్యలు చేశారు. మణిపూర్‌లో గొడవలు జరిగితే దానిపై షర్మిల మాట్లాడుతున్నారని.. మరి నాలుగేళ్లుగా ఏపీలో దళితులపై దాడులు, అమరావతి మహిళలపై దాడులు జరిగితే షర్మిల ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. అన్నా చె÷–లలెలు ఇద్దరూ కూడా మోసం చేయడానికి నడుము కట్టారని విమర్శించారు. ప్రత్యేక హోదా డిమాండ్ చేసింది గతంలో బీజేపీనే అని చెప్పుకొచ్చారు. రఘురామ రాజన్ కమిటీ గతంలో బ్జడెట్ మౌలిక సదుపాయాలు ఎలా ఉండాలో మాత్రమే చెప్పిందన్నారు. వెనుకబడిన రాష్ట్రాలపై నివేదిక ఇవ్వాలని రాఘురామ రాజన్ కమిటీని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిం దన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ మాత్రమే నాడు ప్రకటన రూపంలో కాంగ్రెస్ చేసిందన్నారు. విభజన సరైన విధంగా చేయలేదని మోదీ గతంలోనే చెప్పారన్నారు. స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ అమలు చేయాలని గత ప్రభుత్వానికి కేంద్రం సహాయం కూడా అందించిందన్నారు. ప్రజలను జగన్ సెంటిమెంట్‌తో రెచ్చగొట్టి అధికారంలోకి వచ్చారన్నారు. కేవలం రాజకీయం కోసం ప్రత్యేక హోదాను తెరపైకి తెస్తున్నారని మండిపడ్డారు. ప్రధాన మంత్రిగా చంద్రబాబు , జగన్ వచ్చినా కూడా ప్రత్యేక హోదా ఇవ్వలేరని స్పష్టం చేశారు. విశాఖ - బెంగుళూరు ఇండస్ట్రియల్ కారిడార్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. 20కి పైగా ఎంపీలను ఇస్తే జగన్ ప్రత్యేక హోదా తెస్తా అన్నారని.. అమలు కానీ హామీలు ఇచ్చి జగన్ ప్రజలను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్వత శ్రేణుల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హోదాతో సంబంధం లేకుండా కేంద్రం సహాయం అందిస్తుందన్నారు. పరిశ్రమలకు అనుకూలంగా రాష్టంలో వాతావరణం లేదన్నారు. ఏపీ అభివృద్ధి కోసం బీజేపీ బ్లూ ప్రింట్ సిద్ధం చేస్తామని.. ప్రకాశం, రాయలసీమ జిల్లాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు. రామాలయం ఏ విధంగా కట్టి దేశం మొత్తం రామరాజ్యం చేశామో... రానున్న రోజుల్లో ఏపీలో రామరాజ్యం తీసుకొస్తామన్నారు. ఏపీలో ఉద్యోగులకు జీతాలు కూడా రావడం లేదని.. అంగన్వాడీల ఉద్యమాన్ని ప్రభుత్వం అణిచివేసిందని లంకా దినకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రష్మి జై శ్రీరామ్ పోస్ట్‌కు నెటిజన్ల విపరీత వ్యాఖ్యలు

ఘాటుగా రిప్లై ఇచ్చిన అమ్మడు

టాలీవుడ్ నటి రష్మి గౌతమ్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా బుల్లితెరకు పరిచయమై ప్రేక్షకుల్లో భారీ క్రేజ్ సంపాదించుకుంది. అంతకుముందు సినిమాల్లో నటించినా ఈ భామకు పెద్దగా గుర్తింపురాలేదు. ఈ షో ద్వారా వచ్చిన క్రేజ్‌తో బిగ్ స్క్రీన్‌పై అప్పుడప్పుడు మెరుస్తోంది. మరోవైపు సోషల్ మీడియాలో లేటెస్ట్ ఫొటో షూట్స్‌తో అభిమానులను అలరిస్తూ ఉంటుంది. ఇదిలావుంటే రష్మి తాజాగా ఓ నెటిజన్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. అయోధ్య రామ మందిర ప్రారంభోత్సవంపై ఆనందం వ్యక్తం చేస్తూ రష్మి ఇటీవల ఒక పోస్ట్ చేసింది. అయితే ఈ పోస్ట్‌పై నెటిజన్ రిప్లయ్ ఇస్తూ.. కాషాయపు రంగు చీర కట్టి.. అన్నీ చెడ్డ పనులు చేస్తున్నావు. అంటూ కాస్త అసభ్య పదజాలం వాడాడు. దీంతో రష్మికి మండిపోయినట్టుంది. ఆ ట్వీట్‌కు రిప్లై ఇస్తూ గట్టిగా కౌంటర్లు వేసింది. నేనేమైనా బిల్లులు కట్టకుండా డబ్బులు ఎగ్గొట్టానా? లేదా నా తల్లిదండ్రుల్ని రోడ్డున వదిలేశానా? నా కుటుంబ బాధ్యతలు తీసుకోలేదా?.. ట్యాక్సులు కట్టలేదా?.. నేనేమైనా అసాంఘిక కార్యకలాపాలు, అకృత్యాలు చేశానా? ఎవరి దగ్గరైనా డబ్బులు లాగేసుకున్నానా? మీ దృష్టిలో అసభ్యకరమైన పనులంటే ఏమిటి? ఈ మధ్య కాలంలో ఇలాంటి మాటలు ఎక్కువగా వింటున్నా. పదే పదే ఈ పదంతో నన్ను టార్గెట్ చేస్తున్నారు.. నా వరకు దేవుడి అందరి వాడు. సనాతన ధర్మంలోని మంచి విషయం అదే అంటూ రష్మి గౌతమ్ గట్టి కౌంటర్ ఇచ్చింది.



# డిఫరెంట్‌గా అంబాజీపేట మ్యారేజీ బ్యాండ్




చిన్న చిన్న పాత్రలతో కమెడియన్ గా మొదలెట్టి ఇప్పుడు కథానాయకుడిగా కూడా సినిమాలు చేస్తున్న సుహాస్ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' అనే నూతన చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. దీనికి నూతన దర్శకుడు దుష్యంత్ కటికనేని దర్శకుడు. తాజాగా ఈ చిత్రం ట్రైలర్ విడుదలైంది, ఇందులో కామెడీ, చిన్న క్రైమ్, వూర్లో వుండే చిన్న చిన్న గొడవలు కలగలిపి ఒక కథగా మలిచినట్టుగా తెలుస్తోంది. సెలూన్ షాపు నడిపే సుహాస్ ఆ వూర్లో ఏమి జరిగినా అన్నిటిని తనమీదే వేసుకొని ఎలా చిక్కుల్లో పడ్డాడు, వాటినుంచి ఎలా బయటపడ్డాడు అనే ఇతివృత్తంగా ఈ ట్రైలర్ చూస్తుంటే కనపడుతోంది. ఇంతకు ముందు సుహాస్ 'కలర్ ఫోటో' అనే చిత్రంలో కథానాయకుడిగా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు, జాతీయ అవార్డు కూడా వచ్చింది ఆ సినిమాకి. ఆ తరువాత 'రైటర్ పద్మభూషణ్', 'మను చరిత్ర' అనే రెండు సినిమాలో నటించాడు. ఇప్పుడు ఈ 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్' తో ఫిబ్రవరి 2న వస్తున్నాడు. బన్నీవాస్, వెంకటేష్ మహా ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు, నిర్మాత ధీరజ్ మొగిలినేని. సుహాస్ సరసన శివాని నగరం అనే అమ్మాయి కథానాయికగా చేస్తుండగా, గోపరాజు రమణ ఇంకో ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. కొత్త నటులకి ఈ సినిమా ద్వారా అవకాశం కలిపించినట్టుగా కనపడుతోంది.

# జైహనుమాన్ ఆంజనేయుడుగా రానా ?



టాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ ప్రశాంత్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన తాజా చిత్రం 'హనుమాన్' భారీ విజయంతో సీక్వెల్‌గా జై హనుమాన్ ప్రకటించారు. తేజ సజ్జా కథానాయకుడిగా నటించిన ఈ చిత్రం సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ దగ్గర సంచలనాలు సృష్టిస్తుంది. ఇప్పటివరకు ఈ చిత్రం వరల్డ్‌వైడ్‌గా రూ.200 కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇదిలావుంటే ఈ సినిమా ముగింపులో సీక్వెల్ ఉంటుందని ప్రశాంత్ వర్మ ప్రకటించిన విషయం తెలిసిందే. 'హనుమాన్'కు సీక్వెల్‌గా రానున్న 'జై హనుమాన్ కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధమయిపోయిందని ప్రశాంత్ వర్మ వెల్లడించాడు. దీంతో ప్రేక్షకులంతా సెకండ్ పార్ట్ 'జై హనుమాన్' కోసం ఎంతో క్యూరియాసిటీతో ఎదురు చూస్తున్నారు. కాగా ఈ సినిమాలో హనుమంతుడిగా ఎవరు కనిపించబోతున్నారనేది అందరిలో ఆసక్తి నెలకొంది. అయితే ఈ సినిమాలో హనుమంతుడిగా కనిపించబోయేది ఇతడే అంటూ టాలీవుడ్ హీరో రానా దగ్గుబాటి గురించి సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. రానా కూడా హనుమంతుడి రోల్‌లో బాగా సెట్ అవుతాడని సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక దీనిపై అధికారిక ప్రకటన రాకపోగా.. దర్శకుడు ప్రశాంత్ వర్మ క్లారిటీ ఇవ్వవలసి ఉంది. ఇక ఈ సినిమా 2025లో ప్రేక్షకుల ముందుకు రానుంది.

# సోహెల్..బూట్ కట్ బాలరాజు




బిగ్ బాస్ ఫేమ్ సోహెల్ ఇప్పుడు వరస సినిమాలతో బిజీగా వున్నారు. ఇంతకు ముందు 'మిస్టర్ ప్రగ్నెంట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన సోహెల్, ఆ సినిమాతో తన ప్రతిభని చూపించాడు. అటు క్రిటిక్స్, ఇటు ప్రేక్షకులు ఆ చిత్రాన్ని ఎంతో మెచ్చుకున్నారు. ఇప్పుడు 'బూట్ కట్ బాలరాజు' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు సోహెల్. ఈ సినిమా ట్రైలర్ విడుదలైంది. ఈ ట్రైలర్ విడుదల వేడుకలో సోహెల్ బాగా ఎమోషనల్ అయ్యాడు. సినిమాలు, వెబ్ సిరీస్, రియాలిటీ షో, షార్ట్ ఫిలిం ఇలా ఏది చేసినా గుర్తింపు కోసం చేస్తాం, బతకడానికి చేస్తాం. 'నేను పరిశ్రమలో అడుగుపెట్టినప్పుడు ఓ షార్ట్ ఫిలిం లో నటించాను. తరువాత 'కొత్త బంగారు లోకం' సినిమాలో చిన్న పాత్ర చేసాను, ఆలా చేసుకుంటూ ఈరోజు ఈ స్థాయికి వచ్చాను', అని అన్నాడు సోహెల్. ఇలా తన గురించి చెపుతూ సంక్రాంతి పండగ నాడు ఒక హీరో కి ఫోన్ చేస్తే అతను ఫోన్ లిఫ్ట్ చేసాడు, 'నేను సోహెల్' అనగానే ఫోన్ పెట్టేసాడు అని చెప్పి బాధపడ్డాడు సోహెల్. వాళ్లంతా పెద్ద హీరోలు, కానీ వెంకటేష్ గారికి ఒక మెసేజ్ పెడితే వెంటనే నాకు అల్ ది బెస్ట్ చెప్తూ సమాధానం ఇచ్చారు, వాయిస్ మెసేజ్ కూడా పెట్టారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ ఒకేలా వుండరు అని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, తనలాంటి వాళ్లు అడిగినప్పుడు ఒక మాట సాయం చేస్తే చాలు అని సోహెల్ బాధపడుతూ చెప్పాడు. ఈ సినిమాలో సోహెల్ పక్కన మేఘలేఖ కథానాయకురాలిగా నటిస్తోంది. ఇంకా ఇందులో ఇంద్రజ, అనన్య నగెళ్ల, సునీల్, ముక్కు అవినాష్, రోహిణి మున్నగువారు వున్నారు. శ్రీ కోనేటి దర్శకుడు ఈ సినిమాకి, కాగా ఈ సినిమాతో సోహెల్ నిర్మాతగా కూడా మారాడు. భీమ్స్ ఈ సినిమాకి సంగీతాన్ని సమకూరుస్తున్నారు. ఫిబ్రవరి 2 న విడుదలవుతోంది.

# స్నేహితుల మధ్య నమ్రత పుట్టినరోజు వేడుకలు

సూపర్ స్టార్ మహేష్ బాబు భార్య నమ్రత శిరోద్కర్ తన పుట్టినరోజుని హైదరాబాదులో ఎంతో సంబరంగా జరుపుకున్నారు. మహేష్ బాబు జర్మనీలో ప్రత్యేక శిక్షణ కోసం వెళ్లారు, బహుశా నమ్రత పుట్టినరోజుని మహేష్ ఇలా మిస్ అవటం ఇదే మొదటి సారి ఏమో. అయితే నమ్రత తన స్నేహితులు చాలామందిని పిలిచారు, అందరూ హాజరయ్యారు. అలాగే తన కుటుంబ సభ్యులు కూడా చాలామంది హాజరయ్యారు. ఈసారి పుట్టినరోజు ఎంతో సంబరంగా, ఒక మంచి జ్ఞాపకంగా చేసుకున్నారు నమ్రత. మహేష్ బాబు సోదరీమణులు మంజుల, ప్రియదర్శిని, పద్మావతి తో పాటు రమేష్ బాబు భార్య కూడా నమ్రత పుట్టినరోజు సంబరాలకు హాజరైన వారిలో వున్నారు. ఇక తన పిల్లలు సితార, గౌతమ్ కూడా నమ్రత దగ్గరే వున్నారు. చాలామంది సెలెబ్రెటీలు హాజరయ్యారు. నారా లోకేష్ భార్య నారా బ్రాహ్మణి వచ్చినవారిలో వున్నారు. అలాగే అల్లు అర్జున్ భార్య అల్లు స్నేహ రెడ్డి కూడా ఈ పుట్టినరోజుకి హాజరయ్యారు.ఇక పింకీ రెడ్డి, దీప్తి రెడ్డి, మంజుల రెడ్డి ఇలా చాలామంది నమ్రత పుట్టినరోజుకి హాజరైన వారిలో వున్నారు. సినీ నటి కీర్తి సురేష్ కూడా హాజరైనట్టుగా తెలుస్తోంది. అలాగే నమ్రత స్నేహితులు చాలామంది వచ్చి ఈ వేడుకని మరింత సంబరంగా ఉండేట్టు చేశారు. ఇప్పుడు ఈ ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతూ వున్నాయి.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**